# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శనివారం 28 అక్టోబర్ 2023


## 2024 జనవరి 5న ఓటర్ల తుది జాబితా ప్రకటన

### జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్

రాయచోటి, అక్టోబరు 27, ప్రభాతవార్త



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారంగా జిల్లాలో 13,58,175 మంది ఓటర్లతో నేడు ముసాయిదా జాబితాను ప్రచురించడం జరిగిందని జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలిపారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జేసీ ఫర్హాన్ అహ్మద్ ఖాన్, డీఆర్‌వో సత్యనారాయణ, ఆర్డీవోలు రంగస్వామి, రామకృష్ణారెడ్డి, నియోజకవర్గ ఈఆర్వోలు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## టమోటా పంటను ధ్వంసం చేసిన అడవి పందులు

రామాపురం, అక్టోబరు 27, ప్రభాతవార్త:



ఆరుగాలం కష్టించి ప్ర ధాన పంటలను సాగు చే యలేని పరిస్థితులలో అడపాదడపా కూరగాయ పం టలు సాగు చేసి ఏదో కొం త సొమ్ము చేసుకున్నాం అ నుకుంటే ప్రకృతి వైపరీత్యా లతో పాటు ఉన్న టమోటా పంటను గురువారం రాత్రి అడవి పందులు నాశనం చేశాయని రైతు వంగిమళ్ల భాస్కర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ కర్షపువాండ్లపల్లెకు చెందిన భాస్కర్‌రెడ్డి అనే రైతు జాతీయ రహదారికి పక్కగా పంట పొలంలో ఎకరా టమోటా పంట సాగు చేశారు. బాగా కోతకొచ్చే సమయంలో అడవి పందులు ఉన్న ఫలంగా పంటపై పడి విచ్చలవిడిగా నాశనం చేశాయని రైతు వవాపోయారు. సుమారు రూ.50 వేలు పైగా టమోటా సాగుకు ఖర్చు చేశామన్నారు. కోతకు వచ్చే సమయంలో పంట పూర్తిగా అడవి పందుల భారిన పడి నాశనం కావడం కళ్లెదురుగానే నష్టం చూడడంతో గుండె బావురందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

### వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో

## ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలకు పెద్దపీట

### గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం అంజాద్‌బాష

కడప అక్టోబర్ 27, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎస్సి, ఎస్టీ, బిసి,మైనారిటీలకు పెద్ద పీఠ వేసి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతోందని ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ అన్నారు. శుక్రవారం 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా...3 వ డివిజన్ కార్పొరేటర్ ముమ్మడి మానస, ఇంచార్జి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో పద్మావతి నగర్ సచివాలయం-2 పరిధిలోని స్థానిక ఆటో నగర్, పి.ఎస్. నగర్ దగ్గర నుండి ప్రారంభించి పలు వీధులు, ప్రాంతాలను సందర్శించారు. 139 వరోజైన గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమానికి అంజాద్ బాషా కు 3 డివిజన్ పరిధిలోని కాలనీవాసులు, అభిమానులు, నగర ప్రజానీకం, మహిళలు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి... రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డులోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ధి సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు 3 డివిజన్ కార్పొరేటర్ ముమ్మడి మానస, ఇంచార్జి సుదర్శన్ రెడ్డి, ఇతర కార్పొరేటర్లు నాగేంద్ర ప్రసాద్, బాలకృష్ణ రెడ్డి, శ్రీరంజన్ రెడ్డి, చెన్నయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ బాబుగారు నాగయ్య, వైస్ చైర్మన్ ఇబ్రహీం మియా, ఈస్ట్ జోన్ అధ్యక్షులు తోట కృష్ణ, నాయకులు నరపురెడ్డి సుబ్బారెడ్డి, షఫీఉల్లాహ్, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, అహమ్మద్, బి.హెచ్. రహీం, కోవైట్ సుబ్బారెడ్డి, సూర్యనారాయణ, కృష్ణ రెడ్డి, మహేష్, శ్రీనివాసులురెడ్డి, రవి, కిరణ్, శివారెడ్డి, నాయకురాళ్ళు జింక జయలక్ష్మి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కరుణించని వరుణుడు





- ఎండుతున్న పంటలు
- గుబులు చెందుతున్న రైతు
- ఆరుతడికి నీరన్నారు ఒక్కతడికి నీరివ్వలేని అధికారులు

రాజుపాళెం, అక్టోబర్ 27, ప్రభాతవార్త

ఖరీఫ్‌లో సాగుచేసిన ప్రత్తి, జొన్న, కంది, మినుము, ఇతర పంటలన్నీ తీవ్ర వర్షాభావంతో ఎండి పోతుంటే దక్కించుకొనుటకు రైతన్న పాట్లు అన్నీ ఇన్నీకావు రైతుల బాధలు అగమ్యగోచరంగా ఉంది వరుణుడు కణికరించక ముఖం చాటేసి పరీక్షిస్తుంటే దేశానికి వెన్నముఖ రైతేరాజు అనే ప్రభుత్వం జాలిచూపించటం లేదు, ఆరుతడికి నీరు ఇస్తామన్న నీటిపారుదలశాఖ అధికారులు వారం పదిరోజులు కూడా నీరుఇవ్వకుండా ఉన్నారు. కాలువలకు, కుంటలకు దగ్గరలో ఉన్న పోలాలకు కష్టం లెక్క చేయకుండా ఇంజన్‌లతో, ట్రాక్టర్ల సహాయంతో వందల మీటర్లు పైపుల ద్వారా నీరుకట్టి బోలెడు ఖర్చును భరిస్తూ పైరుకు ప్రాణం పోస్తున్నరైతులు కొందరు ఉన్నారు. ఆయకట్టు మొదట ఉన్నవారు కాలువల ద్వారా పంటను కాపాడుకుంటున్నవారు మరి కొందరైతే చివరి ఇయకట్టుకు నీరు అందక ఎదురు చూసి కళ్ళ కాయలుకాస్తున్న రైతన్నలు ఎందరో, నీరుఅందించిన పంటలు పచ్చగా ఉంటే నీరులేక ఎండుతున్న పంటను చూసి ఏడవలేక దు:ఖం దిగమింగుకొని ఆకాశంవైపు చూస్తూ, ఏనాయకుడైనా రైతన్న దుస్థితిని గమనించి కాలువలకు నీరు అందించి కాపాడక పోతాడా అని మరో ప్రక్కన ఆశను చంపుకోలేక ఎదురుచూస్తున్నారు రైతులు చాలామంది. పలు గ్రామలలో దేవుళ్లకు ప్రత్యేక పూజలు, గ్రామదేవలతకు మూకుమ్మడిగా బోనాలు సమర్పించినా కనికరించని వానదేవుడు. కుందూనదికి మరిన్ని రోజులు నీరు వదిలి చాపాడు కాలువకు చివరి ఆయకట్టు వరకు వేసిన పంటలను దక్కించుకొనుటకు నీరు ఇవ్వాలని కోరుతున్నది రైతాంగం. పదిరోజులు చాపాడు కాలువకు నీరు ఇచ్చి అరకోరగా పోలంను తడుపుకొని సాగుచేసిన పంటలను కాపాడుకొనువారు కొందరైతే అసలు తమ పోలంవరకు నీరు రాక ఎండుతున్న పంటను ఎలా కాపాడుకోవాలో తెలియని పరిస్థితిలో ఎందరో ఉన్నారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## రహదారుల భద్రతకు పటిష్టమైన చర్యలు

### సంబంధిత అధికారులను ఆదేశించిన జెసి గణేష్‌కుమార్





కడప అక్టోబర్ 27, ప్రభాతవార్త

రహదారుల భద్రత కోసం అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా జేసీ జి.గణేష్ కుమార్ సంబందిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో లో.. జేసీ జి.గణేష్ కుమార్ అధ్యక్షతన జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్బంగా జేసీ గణేష్ కుమార్ మాట్లాడుతూ.. అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోవడం జరుగుతోందన్నారు. జనాభాతో పాటు వాహనాల వినియోగం కూడా పెరుగుతున్న నేపథ్యంలో.. రవాణా శాఖ, అనుబంధ శాఖల అధికారులు రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇటీవలి కాలంలో కడప-నెల్లూరు ప్రధాన రహదారిలో చోటు చేసుకున్న భారీ రోడ్డు ప్రమాదం పలు కుటుంబాల్లో విషాదాన్ని నింపిందని.. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా.. కట్టుదిట్టమైన చర్యలను తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా వున్న పోలీస్ మరియు ఇంజనీరింగ్ అధికారులని ఆదేశించారు. ముఖ్యంగా స్కూల్స్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే ప్రతి పెట్రోల్ బ్యాంకులు, కమర్షియల్ కాంప్లెక్స్ ల వద్ద సిసి కెమేరా లను ఏర్పాటు చర్యలు తీసుకోవాలని, అలాగే.. మలుపుల వద్ద బ్యారికెడ్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలను పొందుపరచాలన్నారు. బ్లాక్ స్పాట్స్ ను గుర్తించడం, లాంగ్ డ్రైవ్ లో వచ్చే డ్రైవర్లకు అక్కడక్కడా రెస్ట్ ఏరియాలు, రెస్టారెంట్లు ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ శాఖల వారీగా వారి సంభందిత రహదారులపై తాజాగా జరిగిన ప్రమాదాలను విశ్లేషించి, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాల్లో.. 108 వాహన సేవలు సకాలంలో అందేలా సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఎన్ఫోర్స్ మెంట్ చర్యలను మరింత కఠినతరం చేయాలన్నారు. అతివేగం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, బస్సులు, ఇతర వాహనాలలో అధిక లోడుతో సరుకు, ఇతర సామగ్రి రవాణా చేసే వారిపై.. కఠిన చర్యలు తీసుకోవలసిందిగా రవాణ శాఖ అధికారులను ఆదేశించారు. యువతకు వాహనాలను కొనిచ్చే తల్లిదండ్రులు కూడా పిల్లలకు బాధ్యతలను గుర్తు చేయాలని సూచించారు. పరిమిత వేగం, రోడ్లపై బాధ్యతగా డ్రైవింగ్ చేయాలని సూచిస్తూ.. రోడ్డు భద్రతా, ప్రమాదాలను అరికట్టడంలో తల్లిదండ్రులు కూడా సామాజిక బాధ్యతను స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతా సమన్వయ కమిటీ మెంబర్ కన్వీనర్, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ మీరా ప్రసాద్, ఆర్ అండ్ బి ఎస్.ఇ. మహేశ్వర్ రెడ్డి, ఆర్ అండ్ బి (ఎన్ హెచ్ డివిజన్)ఈఈ విజయ్ భాస్కర్ రెడ్డి, డి.ఎం.హెచ్.ఓ డా. నాగరాజు, రిమ్స్ సూపరింటెండెంట్ డా. రమాదేవి, పీఆర్, విద్యుత్ శాఖల ఎస్.ఈలు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హై వేస్ అథారిటీ అధికారులు, ట్రాఫిక్, పోలీసు, రవాణా శాఖ అధికారులు, రోడ్ సేఫ్టీ డి.ఎస్.పి, ఐరాడ్ జిల్లా కోఆర్డినేటర్, రోడ్డు భద్రత ఎన్.జి.ఓ.ల అధ్యక్షులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిర్దేశిత గడువులోగా గృహ నిర్మాణ లక్ష్యాన్ని సాధించండి

### వీడియో కాన్ఫరెన్సు ద్వారా కలెక్టర్ విజయ్‌రామరాజు అధికారులతో సమీక్ష




కడప అక్టోబర్ 27, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న జగనన్న గృహాలను వేగవంతంగా పూర్తిచేయాలని, ప్రజలకు నిర్దేశిత గడువు లోపు అందాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు.. ప్రతి ఒక్కరూ.. నిబద్ధతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామ రాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని బోర్డ్ రూం నుండి జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనుల పురోగతి, నిర్దేశించిన లక్ష్యాలపై నియోజకవర్గ మండల అధికారులతో జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామ రాజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ భరద్వాజ్, డి ఆర్ ఓ గంగాధర్ గౌడ్,హౌసింగ్ పిడి క్రిష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ వి.విజయ్‌రామరాజు మాట్లాడుతూ...సమయాన్ని వృదా చేయకుండా గృహనిర్మాణ లక్ష్యాన్ని త్వరితగతిన నిర్ణిత గడువులోగా సాదించా లని అన్నారు. జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలన్నారు. అర్హత ఉన్న ప్రతి పేద వాడికి ఇంటి స్థలం, సొంత ఇల్లు ఇవ్వాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సేవలు, సంక్షేమ పథకాలు.. ప్రజలకు సంతృప్త స్థాయిలో అందాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు.. ప్రతి ఒక్కరూ.. నిబద్ధతతో పని చేయాలన్నారు. సంబంధిత అధికారులు లక్ష్య సాధన కోసం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి వారం ప్రగతి నివేదికలు అందజేయాలన్నారు. ప్రధానంగా.. జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని.. ఆయా మండలాలు, మున్సిపాలిటీల పరిధిలోని లే అవుట్లలో గృహ నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. లే అవుట్ పూర్తయినవి, పూర్తి కానివీ, గ్రౌండింగ్ స్టార్ట్ అయినవి మొదలైన అన్ని రకాల సదుపాయాలను సమకూర్చి.. నిర్మాణ పలనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని.. ఆదేశించారు. జగన్నన గృహానిర్మాణాలలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వక పూర్తి అవగాహనతో లక్ష్యాలను అదికమించాలని అన్నారు. ఇళ్లు పూరి అయిన లే అవుట్లలో డ్రైనేజ్ సమస్యలు లేకుండా చుడాలన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి కనిపించాలని, వెనకబడితే చర్యలు తప్పవని అన్నారు. ప్రారంభంకాని ఇళ్లన్నీ సత్వరమే ప్రారంభించి పునాది స్థాయికి తీసుకురావాలని అన్నారు. ఇళ్లన్నీ త్వరగా ప్రారంభించి బిబిఎల్ స్థాయిలో ఉండేలా చూడాలన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని పేర్కొన్నారు. జగనన్న గృహ నిర్మాణాల పనులలో స్టేజ్ కవర్షన్ ల పై ఇంజనీరింగ్ అసిస్టెంట్ లతో అధికారులు రివ్యూ చేయాలన్నారు. గృహ నిర్మాణ పనుల్లో అధికారులు చిత్త శుద్దితో పనిచేసి నిర్దేశించిన, ఆశించిన పురోగతిని చూపాలని అన్నారు. కార్యక్రమంలో కడప,బద్వేలు, పులివెందుల, జమ్మలమడుగు ఆర్‌డిఓ లు మధుసూధన్, వెంకట రమణ, వెంకటేష్, శ్రీనివాసులు, డ్వామా పిడి యదుభూషణ్ రెడ్డి, డిఆర్డీఏ, ప్రాజెక్టు డైరెక్టర్ ఆనంద్ నాయక్, డి.సి.ఓ సుభాషిణి,సీపీఓ వెంకటరావు,పీఆర్ ఎస్.ఈ శ్రీనివాసులురెడ్డి,సర్వశిక్షా అభియాన్ ప్రభాకర్ రెడ్డి,జెడ్పీ సీఈఓ సుధాకర్ రెడ్డి,అనిమల్ హస్బెండరీ శాఖ అధికారిని శారదమ్మ, వివిధ శాఖల అధికారులైన నియోజకవర్గ, మండల ప్రత్యేక ధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహాశీల్దార్లు, ఎంపిడివోలు, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.

## జగనన్నకు చెబుదాం కార్యకమంలో వెల్లువెత్తిన వినతులు

### సత్వరమే పరిష్కరిస్తాం కలెక్టర్ గిరీషా

చిట్వేలి, అక్టోబరు 27 ప్రభాతవార్త



ప్రజా సమస్యలను పరిష్కరించే జిల్లా కలెక్టర్ గిరీషా అధ్యక్షతన చిట్వేలి ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమానికి మండల వ్యాప్తంగా వినతులు వెల్లువెత్తాయి. 130 మంది బాధితులు పలు సమస్య ల గురించి వినతులిచ్చారు. ఇంటి స్థలాలు, భూముల పట్టాలు, అసైన్‌మెంట్ కోసం పెద్దఎత్తున బాధితులు ముందుకొచ్చారు. పోల్లోపల్లి ఉపాది ఫీల్డ్‌అసిస్టెంట్ తప్పిదాలపై విచారణ చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. చెత్త నిల్వ డంపింగ్ గోడ, పారిశుధ్య కార్మికుల సంఖ్య పెంచాలని చిట్వేలి గ్రామ ఉపసర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్‌రెడ్డి కలెక్టర్‌ను కోరారు. ఉర్దూ, పలుచోట్ల పాఠశాలలకు ఉపాధ్యాయుల నియామకం, చిట్వేలి - కోడూరు విస్తరణ, జూని యర్ కాలేజి ఏర్పాటు, సోమశిల వెనుకజలాల మల్లింపు, ఎం.రాచపల్లె, రాజు కుంట క్రాస్ వద్ద బ్రిడ్జి నిర్మాణం లాంటి ప్రధాన సమస్యలను స్వచ్ఛంద సంస్థ బాధితులు గాడి ఇంతియాజ్, పందికాళ్ల మణి తదితరులు కలెక్టర్‌కు వినతులుగా అందించారు. వచ్చిన వినతులకు సత్వరమే పరిష్కారం చూపుతామని కలెక్టర్ హామీ ఇచ్చారు. తదుపరి ప్రభుత్వవిప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ పరిష్కారం కాని సమస్యలను సైతం పరిష్కరించాలన్న ఉద్దేశ్యం తో ముఖ్యమంత్రి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో అధికారులను, బాధితులను ఒకేచోట చేర్చి పరిష్కరించేందుకై చర్యలు తీసుకుంటున్నారు. 1902 ద్వారా బాధితులే నేరుగా సమస్యను ఫిర్యాదు చేయవచ్చన్నారు. అర్హులందరికి సంక్షేమ ఫలాలను అందించామని, చెప్పిన హామీలను 90 శాతం మేర నెరవేర్చామన్నారు. కాగా మండల వ్యాప్తంగా ప్రధాన ప్రజా సమస్యల పరిష్కారంలో అటు ప్రజాప్రతినిధులు, అధికారులు దాటవేత మాటలే తప్ప పరిష్కారం చేయడం లేదన్న విమర్శలు వినిపించాయి. ఈ కార్యక్రమంలో జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ఆర్‌డిఒ రామక్రిష్ణారెడ్డి, స్కిల్‌డెవలప్ మెంట్ ఛైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకు మార్‌రెడ్డి, మండల కన్వీనర్ చెవ్వ శ్రీనివాసులరెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు ఎల్‌వి మోహన్‌రెడ్డి, ఎంపిపి చంద్ర, ఉపసర్పంచ్ ఉమా మహేశ్వర్ రెడ్డి, స్టేట్ కనీస వేతనాల బోర్డుమెంబర్ మలిశెట్టి వెంకటరమణ, లింగం లక్ష్మీకర్, తహశిల్దారు శిరీషా, ఎంపిడిఒ శివరామిరెడ్డి, మండల, జిల్లాస్థాయి ప్రభుత్వ అధికారులు, ఫిర్యాదుదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు

### కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

సింహాద్రిపురం, అక్టోబరు 27, ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని, ప్రజల చెంతకే అన్ని రకాల ప్రభుత్వ సేవలు అందేలా చర్యలు తీసుకున్నారని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. సింహాద్రిపురం మండలంలోని కసనూరులో నూతనంగా నిర్మించిన సచివాలయం, వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌లను శుక్రవారం ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రాంభించారు. స్థానిక నాయకులు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్యరంగంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక మార్పులు తీసుకువచ్చి పేద ప్రజల ఆరోగ్యానికి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అధిక మొత్తంలో నిధులు ఖర్చు చేస్తున్నారన్నారు. గ్రామీణులకు కూడా మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌లను ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, సింహాద్రిపురం మార్కెట్ కమిటి ఛైర్మన్ వెన్నపూస రామ్మోహన్‌రెడ్డి, వైకాపా నాయకులు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బాబు కోసం ఆగిన మరో గుండె

- టీవీ చూస్తూ మృతి చెందిన గుర్రం చిన్నరెడ్డమ్మ

2లో

# 38వ డివిజన్‌లో 50 కుటుంబాలు టీడీపీలో చేరిక



కడప వైద్యవిభాగం, అక్టోబరు 27, ప్రభాతవార్త:

కడప నగరంలోని 38వ డివిజన్‌లోని 50 కుటుంబాలు తెదేపా కండువా కప్పుకున్నారు. శుక్రవారం తెదేపా నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు, తెదేపా సీనియర్ నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మీరెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు మన్‌మోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మమ్మల్ని నమ్ముకొని మా పార్టీలో చేరిన వారికి తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎదిరించలేక ప్రజలు మౌనంగా ఉన్నారన్నారు. వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. 38వ డివిజన్‌లో ప్రజలు మా వెంట నడవడం సంతోషదాయకమన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమూరి బాలదాసు, మేకల వెంకటేష్ యాదవ్, కొండా సుబ్బయ్య, మామిళ్లపల్లె శివ, రామిరెడ్డి, ఓబుల్‌రెడ్డి, వవీరభద్రయ్య, శివశంకర్‌రెడ్డి, పల్లె సుదాకర్‌రెడ్డి, శంకర్ యాదవ్, రాజన్న యాదవ్, మైనార్టీ నాయకులు ఇమ్రాన్, రెహమాన్, గౌస్‌పీర్, ఆదిల్, మహిళా నాయకురాలు స్వర్ణలత, మీనాక్షి, నిర్మలా, ఉమాదేవి, డివిన్‌లోని తెదేపా కార్యకర్తలు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**39వ డివిజన్‌లో 30 కుటుంబాలు...**

కడప నగరంలోని 39వ డివిజన్ మోచంపేటలో 30 రజక కుటుంబాలు తెదేపా కండువా కప్పుకున్నారు. గురువారం తెదేపా నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు, తెదేపా సీనియర్ నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మీరెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు మన్‌మోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మమ్మల్ని నమ్ముకొని మా పార్టీలో చేరిన వారికి తోడుగా ఉంటామని హామీ ఇచ్చారుప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమూరి బాలదాసు, మేకల వెంకటేష్ యాదవ్, కొండా సుబ్బయ్య, మామిళ్లపల్లె శివ, రామిరెడ్డి, ఓబుల్‌రెడ్డి, వవీరభద్రయ్య, శివశంకర్‌రెడ్డి, పల్లె సుదాకర్‌రెడ్డి, శంకర్ యాదవ్, రాజన్న యాదవ్, మైనార్టీ నాయకులు ఇమ్రాన్, రెహమాన్, గౌస్‌పీర్, ఆదిల్, మహిళా నాయకురాలు స్వర్ణలత, మీనాక్షి, నిర్మలా, ఉమాదేవి, డివిన్‌లోని తెదేపా కార్యకర్తలు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై 27న చలో మైదుకూరు

కడప వైద్యవిభాగం, అక్టోబరు 27, ప్రభాతవార్త



రైతు సమస్యలపై ఈనెల 27న చలో మైదుకూరు కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండ్ల కొండ శ్రీరాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రత్యేకించి జిల్లాలో కరవు విలయ తాండవం చేస్తోందని రైతులకు రైతు కూలీలకు పనులు లేక వసలబాట పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు విష్ణుప్రీతంరెడ్డి, రాష్ట్ర కార్యదర్శ చీకటి చార్లెస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోపూరు వెంకటరమణారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మధురెడ్డి, నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు బాబు, మహ్మద్ అలీఖాన్, కోవూరు శ్రీనివాసులు, ఆనంద్‌కుమార్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

# ఐకమత్యానికి నదర్శనం నా మట్టి నా దేశం

**– జాతీయ జెండాతో భారీ అమృత్ కలశ యాత్ర**



కడప వైద్యవిభాగం, అక్టోబరు 27, ప్రభాతవార్త:

నా మట్టి.. నా దేశం అనే మహోన్నతమైన కార్యక్రమం భారత దేశ పౌరుడైన ప్రతి ఒక్కరిలోనూ దేశభక్తిని పెంపొందించేందుకు ఐక మత్యం చాటేందుకు ఇలాంటి కార్య క్రమాలు ఎంతగానో దోహద పడతా యని జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర గౌడ్ అన్నారు. శుక్రవారం భారత ప్రభుత్వ కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వశాఖ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల కళాశాలలో నా మట్టి నా దేశం అమృత్ కలశ యాత్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి సేకరించిన మట్టిని ఢిల్లీలోని అమృతా స్మృతీ వనంకు విజయవాడకు బయలు దేరుతారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సైనికుడైన కేవీ రావును జిల్లా రెవెన్యూ అధికారి ఇతర అతిథులు సన్మానించారు. అనంతరం కడప పట్టణంలో ప్రభుత్వ బాలికల కళాశాల నుంచి కోటిరెడ్డి కళాశాల వరకు అమృత్ కలశ యాత్ర ర్యాలీ విద్యార్థులు యువత జాతీయ జెండాలు పట్టుకొని నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సుబ్రమణ్యం, స్టెప్ మేనేజర్ సుబ్బరాయుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి షకీలా, ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు జేజేబీవీఎస్ అశోక్, సుబ్బారావు, మాల కొండయ్య, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎం.అశోక్, షేక్ ఆయిషా, చరణ్, షేక్ సొహెబ్, సల్మాన్ బీ, లక్ష్మీకాంత్ 500మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగ చేసుకోవాలి : ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



పోరుమామిళ్ల, అక్టోబర్ 27 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షకార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ డిసి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు పేర్కొన్నారు. శు క్రవారం రంగసముద్రం సచివాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్షకార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి వారి ఆధరాభిమానాల్ని చూరగొందని, అందులో భాగంగానే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో పేద లకు తకణ ఆరోగ్యం అందించేలా ఇంటివద్దకే వచ్చి వైద్య సేవలందిస్తోందని దీనిని తామెంతో గర్వంగా భావిస్తున్నామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షమంచి ఫలితాల న్నిస్తోందని కొనియాడారు. ఇలాంటి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సి న ఆవశ్యకత మనందరిపై ఉందన్నారు. ప్రభుత్వ పథకా లను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్రప్రతాప్, పంచాయతీ రాజ్ అడ్వయిజర్ నాగార్జున రెడ్డి రంగసముద్రం సర్పంచ్ రవి ప్రకాశ్, జడ్పీటీసీ ముత్యాల శివ ప్రసాద్, అవుట్ సోర్సింగ్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో కలెక్టర్

**దృష్టికి జమ్మలమడుగు సమస్యలు తీసుకెళ్లిన బీజేపీ నాయకులు**

జమ్మలమడుగు, అక్టోబరు 27, ప్రభాతవార్త:



జమ్మలమడుగు ఎంపీడీవో సభాభవనంలో కలెక్టరు విజయరామ రాజు అధ్యక్షతన జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో బీజేపీ నాయకులు మేకల ఆంజనేయులు ఆధ్వర్యంలో పలు సమస్యలపై కలెక్టరు విజయరామరాజుకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ జమ్మలమడుగు పట్టణంలోని ఎరుకల కాలనీ మహిళల జీవనోపాధి కోసం ఆర్ఓఎఫ్ఆర్ లేదా అసైన్‌మెంట్ కమిటీ ద్వారా డీకేటి భూములు మంజూరు చేయాలని వారి ఉపాధి కోసం నేషనల్ లైవ్ స్టాక్ మిషన్, ఎన్ఎస్‌టీఎఫ్‌డీసీ, ట్రైకార్ కింద బ్యాంక్ రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని అదే విధంగా ఉపాధి హామీ జాబ్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. పలు సమస్యల గురించి వివరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ ఎస్టీ మోర్చా నాయకురాలు నాగస్వరం గోవిందమ్మ, నాసరి అరుణమ్మ, విజయమ్మ, కందుల లక్ష్మమ్మ, మైనార్టీ మోర్చా నాయకులు షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా రక్షణ భేరి బస్సుయాత్ర కరపత్రాలు విడుదల

బద్వేలు అర్బన్ ,అక్టోబర్ 27 ప్రభాతవార్త :



నవంబర్ 1వ తేదిన బద్వేలు పట్టణ నాలుగురోడ్ల కూడలిలో జరిగి ప్రజా రక్షణబేరి బారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ, డీవైఎఫ్ఐల సంయుక్త ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగ కరపత్రా లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యకులు ముడియం చిన్ని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను అమలు చేయాలని, జిల్లాలో ఉక్కుపరిశ్రమ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఉక్కు పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతోమందికి ఉపాధి దొరుకు తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విడగొట్టి పదేళ్లు పూర్తి కావస్తున్నా రాష్ట్రానికి ఇచ్చిన ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు, కడప ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం, విభజన హామీలలో బీజేపీ ఇచ్చిన ఏ ఒక్క హామీ నేటికి అమలు కాలేదని వాపోయారు. దేశంలో విద్య, వైద్యం ప్రైవేటీకరించడం సామాన్య, మధ్య తరగతి ప్రజానీకానికి అవి భారంగా మారాయన్నారు. కార్యక్రమంలో ఆంజనేయులు, సురేంద్ర, సీఐటీయూ నాయకులు సుబ్బరాయుడు, రాజ గోపాల్ పాల్గొన్నారు.

# 26న ఉచిత వైద్య శిబిరం

**– విద్యార్థులకు బహుమతులు ప్రదానం**

కడప వైద్యవిభాగం, అక్టోబరు 27, ప్రభాతవార్త



కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీన ఆదివారం ఉదయం కడప నగరంలోని సబ్ జైలు దగ్గర ఉన్న మదరసా ఉస్మాన్ బిన్ అఫాన్ మైదానంలో ఉచిత మెగా వైద్య శిబిరం మరియు విద్యార్థులకు బహుమతులు ప్రదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సొసైటీ అధ్యక్షుడు డా.ముక్తార్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరానికి క్రైం ఆసుపత్రి వారి సహకారంతో ప్రముఖ వైద్యులు పాల్గొంటున్నారని తెలిపారు. బీపీ సుగర్, యూరిన్, రక్త పరీక్షలు తదితర వ్యాధులను కూడా ఉచితంగా పరీక్షిలు చేసి మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం అంజాద్‌బాషాతో పాట పలువురు ప్రముఖులు పాల్గొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 29న టీడీపీ నగర విస్తృత స్థాయి సమావేశం

**– నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధవరెడ్డి**

కడప వైద్యవిభాగం, అక్టోబరు 27, ప్రభాతవార్త



టీడీపీ నగర విస్తృత స్థాయి సమావేశం ఈనెల 29న రాజ రాజేశ్వరి కల్యాణ మండపంలో సాయంత్రం నిర్వహిస్తున్నట్లు కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధవరెడ్డి తెలిపారు. శుక్రవారం ద్వారకనగర్‌లోని నియోజకవర్గ కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి టీడీపీ నాయకులను అణచివేయాలని చూస్తోందని విమర్శించారు. గతంలో టీడీపీలో ఉండే నాయకులు, కార్యకర్తలు టీడీపీకి మద్దతు తెలపాలన్నారు. 2024 ఎన్నికల్లో తెదేపాను గెలిపించుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షులు శివకొండారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో దస్తగిరి స్వామి జ్ఞాపికల ప్రదర్శన

జమ్మలమడుగు, అక్టోబరు 27, ప్రభాతవార్త:



దస్తగిరి స్వామి గార్మి షరీఫ్ పండగ సందర్భంగా శుక్రవారం సాయంత్రం పట్టణంలోని జామియా మసీదులో దస్తగిరి స్వామి పవిత్ర జ్ఞాపికలను భక్తులకు సందర్శన నిర్వహించినట్లు జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్‌షా సాదిక్ పాషా ఖాద్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ భక్తితో దస్తగిరి స్వామిని కొలిచి ఎలాంటి కోరికలు కోరుకున్న వారి కోర్కెలు కచ్చితంగా తీరుతాయని ప్రజల నమ్మకమన్నారు. గురువులు సయ్యద్ షా ఖాద్రి మరియు గురువులతో కలిసి దస్తగిరి స్వామి పవిత్ర జ్ఞాపికలకు ప్రత్యేక ఫాతెహా నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గురువులు అసద్‌పాషా ఖాద్రి, పీఠాధిపతి సోదరులు, కుటుంబీకులు, ముస్లిం సోదర సోదరీమణులు, వందలాది సంఖ్యలో పాల్గొన్నారు.

# కోచింగ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలని ధర్నా

రాజంపేట అర్బన్, అక్టోబరు 27 ప్రభాతవార్త




రాజంపేట పట్టణం సాయి నగర్ ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులను దోచుకుంటున్న నిర్వాహకులపై చర్యలు తీసు కోవాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు నాగేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎంఇఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. నవోదయ, సైనిక కోచింగ్ కోసం వేలాది రూపాయలు దండుకుంటూ శిక్షణ ఇస్తున్నారని ధ్వజమెత్తారు. కనీస సౌకర్యాలు లేకుండా చేర్చుకుని అనధికారికంగా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారన్నారు. విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండానే హాస్టల్‌ను కూడా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. విద్యాశాఖ అధికారులకు ఈ విషయం తెలియదా అని ప్రశ్నించారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, సర్వేపల్లి నరసింహ, గౌరీశంకర్, గంగయ్య, సుమంత్, హరి తదితరులు పాల్గొన్నారు.

# బస్సు యాత్రను విజయవంతం చేయండి

**పట్టణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సంజీవ కర్ణ**

ప్రొద్దుటూరు అక్టోబర్ 27, ప్రభాతవార్త



ప్రొద్దుటూరులో నిర్వహించే వైసిపి సామాజిక సాధికారిక బస్సు యాత్రను విజయవంతం చేయాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సంజీవకర్ణ నాయి బ్రాహ్మణులను ఆహ్వానించారు. వైసీపీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పిస్తూ ఎన్నో పదవులను కట్ట బెట్టిం దని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించు కోవాల్సిన మనందరికీ ఉందన్నారు శనివారం ప్రొద్దుటూరులో జరగబోయే బస్సు యాత్రకు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

# వైసిపి బస్సుయాత్రను అడ్డుకుంటాం

**రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు**

ప్రొద్దుటూరు అక్టోబర్ 27, ప్రభాతవార్త



రాష్ట్రంలో వైసిపి సామాజిక సాధికారిత బస్సు యాత్ర బీసీ ఎస్సీ ఎస్టీ మైనారి టీ వర్గాలను మరోసారి మోసం చేసే ప్రయత్నమేనని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ మోసపూరిత బస్సు యాత్రను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. సోలోని ఎస్సీ ఎస్టీ మైనారిటీ బిసి లకు ఏ మేలు చేశారని వైసిపి సామాజిక సాధికారిత బస్సు యాత్ర చేపట్టిందో స్పష్టం చేయాలన్నారు. జగన్ పాలనలో నిత్యవసర ధరలు కరెంటు చార్జీలు తెలుగు సామాన్యులకు మోయలేని భారం మోపారన్నారు. దువ్వూరుకు చెందిన మైనారిటీ అబ్దుల్లా భూములను ఆక్రమించారని ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో ఆత్మహత్య కు పాల్పడిన ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్న పాపాన పోలేదన్నారు. ప్రొద్దుటూరులో ఎస్సీ ఎస్టీల భూములను ఆక్రమిస్తే ఎలాంటి చర్యలు లేవన్నారు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించిన బీసీ కులానికి చెందిన నందం సుబ్బయ్యను దారుణంగా హత్య చేశారని విమర్శించారు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ లకు ఎలాంటి మేలు చేయకపోగా వారిపై దాడులకు ప్రోత్సహించిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని విమర్శించారు. బడుగు బలహీన వర్గాలకు ఏ మేలు చేశామని చెప్పేందుకు బస్సుయాత్ర చేపట్టారని ఆయన ప్రశ్నించారు ఇలాంటి మోసపూరి తమైన బస్సు యాత్రను రాష్ట్ర తెలుగు యువత ఆధ్వర్యంలో అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ ఖలీల్, బీసీ నాయకులు చలమయ్య, ఎస్సీ నాయకుడు మధు పాల్గొన్నారు.

# పర్యావరణ అందరి బాధ్యత

**– ప్రతి పాఠశాలలో గ్రీన్ స్కూలు కార్యక్రమాన్ని నిర్వహించాలి**

**– జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం పిలుపు**




రాయచోటి, అక్టోబరు 27, ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణకు అందరి బాధ్యత అని దాని పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరాం పురుషోత్తం కోరారు. శుక్రవారం సాయంత్రం రాయచోటి తన కార్యాలయంలో గ్రీన్ స్కూలు ప్రోగ్రాం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను గ్రీన్ స్కూలు బ్యానర్‌ను ఆయన ఆవిష్కరించారు. 1వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి గ్రీన్ టీచర్స్ ఆన్‌లైన్ శిక్షణకు హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గతంలో జాతీయ గ్రీన్ స్కూలు అవార్డును అందుకున్న సంబేపల్లె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, జిల్లా ఎన్జీసీ కోఆర్డినేటర్ రవీంద్రరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి, ఉపాధ్యాయులు కిరణ్ కుమార్‌రెడ్డి, పొట్టిరెడ్డి, జయ ప్రకాష్‌రెడ్డి, శివారెడ్డి, మహ్మద్‌ఖాన్, మధుమతి, నాగరాజు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షలో 402మందికి వైద్యసేవలు

పులివెందుల, అక్టోబరు 27, ప్రభాతవార్త



జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నగరిగుట్ట అర్బన్ హెల్త్ సెంటర్‌లో 402 మందికి వైద్యసేవలు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వరప్రసాద్, వైస్ ఛైర్మన్లు వైఎస్ మనోహర్‌రెడ్డి, హాఫీజుల్లా, పాల్గొన్నారు. వైద్యసిబ్బంది రోగులకు వైద్యసేవలు అందించారు.

# కళాశాలపై చర్యలు తీసుకోవాలి

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 27, ప్రభాతవార్త:



చాపాడు మండలంలోని ఫ్రెండ్స్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ బీఈడీ కళాశాల యాజమాన్యం ప్రభు త్వ నిబంధనలకు వ్యతిరేకంగా బీఈడీ కళాశాలలో స్కూలు నడు పుతూ బీఈడీ తరగతులు నిర్వహించకుండా ఓన్లీ ఎగ్జామ్ టైంలో మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతున్నారని వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (ఆర్ఎస్ఓ) రాష్ట్ర అధ్యక్షులు జగన్ డిమాం డ్ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జగన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోకల్ వారిని అడ్మిషన్లు చేర్చుకుంటే డబ్బులు తక్కువ వస్తుందని ఇతర రాష్ట్రాల వారిని అడ్మిషన్ చేసుకొని ఒక సీటుకు లక్ష రూపాయలు వసూలు చేస్తూ లక్షలు దోచుకుంటున్నారని వారు ఆరోపించారు. కళాశాల 220 రోజులు, వర్కింగ్ డేస్ ఉంటే ఒక్క గంట కూడా క్లాసులు నిర్వహించ కుండా పూర్తిగా స్కూలు నడుపుకుంటూ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కే విధంగా వ్యవహరిస్తున్న ఈ కళాశాల యాజ మాన్యంపై తక్షణమే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆర్ఎస్ఓ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు.

# నా మట్టి.. నాదేశం కార్యక్రమానికి తరలి వెళ్లిన బీజేపీ కార్యకర్తలు



కడప కార్పొరేషన్, అక్టోబరు 27, ప్రభాతవార్త

దేశ ప్రధాని నరేంద్ర మోదీ శ్రీకారం చుట్టిన నా మట్టి.. నాదేశం కార్యక్రమానికి కడప జిల్లా నుంచి బీజేపీ నాయకులు తరలి వెళ్లారు. జిల్లా అధ్యక్షులు వంగళ శశిభూషణ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి, గాలి హరిప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి పవన్‌కుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ ఆధ్వర్యంలో సుమారు 60 మంది కార్యకర్తలు వివిధ మండలాల నుంచి సేకరించిన మట్టిని పవిత్రంగా కళశాలలో ఉంచి జిల్లా పార్టీ కార్యాలయం నుంచి రైల్వేస్టేషన్ వరకు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. పీఎం మోదీ ప్రసంగాన్ని ఆలకించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సదరు కార్యక్రమానికి రైల్వే శాఖ వారు పూర్తి సహకారం అందించినందుకు జిల్లా అధ్యక్షులు రైల్వేశాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

# హైవే అధికారుల నిర్లక్ష్యం

ఖాజీపేట అక్టోబర్ 27, ప్రభాతవార్త

హైవే అధికారుల నిర్లక్ష్యం ప్రమాదాలకు అవకాశంగా మారనుందని పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు. కడప కర్నూల్ జాతీయ రహదారిలో చెన్నూరు బ్రిడ్జి సమీపంలో ములపాకు వెళ్లే దారిలో బుధవారం తెల్లవారుజామున లారీ ఇంజన్ మొరాయించడంతో జాతీయ రహదారిలో లారీ నిలిచిపోయింది. దీనివల్ల ట్రాఫిక్ జామ్ అవుతుందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. నిన్నటి రోజున చిక్కబల్లాపూర్ లో ఆగి ఉన్న లారీని డికొన్న ప్రమాద ఘటనలో 13 మంది మృతి చెందిన జాతీయ రహదారి నిర్వాహకులకు కనువిప్పు కలగలేదేమో అనిపిస్తుందని పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు.

# వైసిపి సామాజిక సాధికారత బస్సుయాత్ర హాస్యాస్పదం

**టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్**

ప్రొద్దుటూరు అక్టోబర్ 27, ప్రభాతవార్త



రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం చేప ట్టిన సామాజిక సాధికారత బస్సు యాత్ర హాస్యాస్పదమని ప్రొద్దుటూరు టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్లుగా రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలను అణగ దొక్కుతూ బీసీ ఎస్టీ ఎస్సీ మైనారిటీ జగన్ నిలిచారని విరుచు కబడ్డారు. బడుగు బలహీన వర్గాలకు ఏ మేలు చేకూర్చావని సామాజిక సాధికారత పేరుతో బస్సు యాత్ర చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు అనగదొక్కబడి పూర్తి వ్యతిరేకత ఉందన్న భావనతో సీఎం జగన్ మొట్టమొదటి బస్సు యాత్ర చేపట్టారని ఆయన ఎద్దేవా చేశారు. బిసి కులానికి చెందిన నందం సుబ్బయ్యను హత్య చేసినందుకా, బీసీ నేత మీరు మూర్తిపై భౌతిక దాడి చేసినందుకా బిసి కులానికి చెందిన బంగారు వ్యాపా రుల భూముల ఆక్రమించినందుకు మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీదేవికి ఎలాంటి ప్రాధా న్యత యువనందుకా ప్రొద్దుటూరులో బస్సు యాత్ర చేపట్టిందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో సీఎం జగన్ అంబేద్కర్ విదేశీ విద్యకు జగన్ విదేశీ విద్య అనే పేరు మార్చి దళితులకు ద్రోహం చేశారని విమర్శించారు. దుల్హాన్ పథకాన్ని రద్దుచేసి మైనార్టీలకు ద్రోహం చేశారన్నారు ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామని మాట తప్పిన జగన్ బస్సు యాత్ర చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు బీసీలకు రాజ్యాధికారంలో 10% రిజర్వేషన్లు తొలగించి రాజ్యాంగ పదవులకు దూరం చేశారని విమర్శించారు బీసీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఎలాంటి నిధులు కేటాయించక బీసీలకు నమ్మకద్రోహం చేసిన వ్యక్తి జగనన్నారు. ప్రొద్దుటూరు పట్టణంలో వాజ్పేయి నగరవాసులను నిర్దాక్షిణ్యంగా ఇల్లను తొలగించి నందికా బస్సు యాత్ర మొదలు పెట్టిందని నిలదీశారు సుందరయ్య కాలనీలో ఎస్సీ ఎస్టీల భూములను ఆక్రమించినందుకా బస్సు యాత్ర చేపట్టారని ఎద్దేవా చేశారు వైసీపీ ప్రభు త్వంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు వరగబెట్టిందేమీ లేకపోగా వారిపై దాడులు పెరిగిపోయాయని విమర్శించారు. బస్సుయాత్ర పేరుతో బడుగు బలహీన వర్గాలకు ఏం సమాధానం చెబుతారో స్పష్టం చేయాలన్నారు.

# సామాజిక సాధికారిత బస్సుయాత్రను విజయవంతం చేద్దాం

**వైసిపి బిసి నేతల పిలుపు**

ప్రొద్దుటూరు అక్టోబర్ 27, ప్రభాతవార్త



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలకు కల్పించిన ప్రాధాన్యతను వివరించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సామాజిక సాధికారిక బస్సు యాత్ర శనివారం ప్రొద్దుటూరులో నిర్వహిస్తున్న సందర్భంగా బస్సుయాత్రను విజయవంతం చేద్దామని వైసిపి బీసీ నేతలు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్పర్సన్ చాంబర్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా టీటీడీ పాలకమండలి సభ్యులు సిద్దవటం యానాదయ్య మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బడుగు బలహీన వర్గాలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత కల్పిస్తూ రాష్ట్రంలో సామాజిక సాధికారత సాధించిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందని పేర్కొన్నారు. గతంలో రాజకీయ పార్టీలు బీసీలను ఓటర్లుగానే చూసేవారని కానీ జగన్ రాష్ట్రంలో బీసీలకు ప్రాధాన్యతరిస్తూ అనేక రకాలుగా రాజ్యాంగ పదవులను కట్టబెట్టి వారి గౌరవాన్ని పెంచారని కొనియాడారు. రాష్ట్ర పద్మశాలియ కార్పొరేషన్ చైర్ పర్సన్ జింకా విజయలక్ష్మి మాట్లాడుతూ బీసీలలో 136 కులాలను గుర్తించి 56 కార్పొరేషన్లుగా ఏర్పాటుచేసి వాటికి చైర్మన్లు డైరెక్టర్లను నియమించిన ఘనత జగన్ కి దక్కుతుందన్నారు. ప్రతి సంక్షేమ పథకంలోనూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. దేవంగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాగలక్ష్మి నరసింహారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి నేతృత్వంలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో బీసీలకు పెద్దపీట గతంలో రాజకీయ పార్టీలు బీసీలను ఉపయోగించుకున్నాయే తప్ప ఎలాంటి ప్రాధాన్యత కల్పించ లేదన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుండి బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తూ అనేక రాజ్యాంగ పదవులు కట్టబెట్టా రన్నారు. రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ బండారు నాగలక్ష్మి సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని బీసీలకు అనేక రాజ్యాంగ పదవులు జగన్ కట్టపెట్టారని పేర్కొన్నారు. సమావేశంలో సగర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఉప్పర మురళి తొగట వీర క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ చౌడం రవి కృష్ణ బలిజ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ తుపాకుల వెంకటరమణ అరెకటిక రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఉమామహేశ్వరి పూసల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కంభం వెంకటేశ్వర్లు, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా, పట్టణ అధ్యక్షులు గురప్ప, కిషోర్ పాల్గొన్నారు.

# బాబు కోసం ఆగిన మరో గుండె

**– టీవీ చూస్తూ మృతి చెందిన గుర్రం చిన్నరెడ్డమ్మ**

గాలివీడు, అక్టోబర్ 27(ప్రభాతవార్త):



వైసీపీ ప్రభుత్వం అన్యాయంగా, అక్రమంగా ఎలాంటి తప్పు లేకున్నా బాబు పై కేసులు నమోదు చేసి వేధింపులకు గురిచేసి 40 రోజులకు పైగా జైల్లో ఉంచడంపై ఆవేదనతో బాబు గురించి టీవీ చూస్తూ ఒక గుండె ఆగింది. ఈ సంఘటన గాలివీడు మండలం చీమల చెరువుపల్లి పంచాయతీ గుర్రం వాండ్లపల్లెలో చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబసభ్యుల కథనం మేరకు వివరాలలోకి వెళ్లితే.. చీమలచెరువుపల్లె పంచాయతీ గుర్రంవాండ్లపల్లెకు చెందిన గుర్రం చిన్నబుజ్జిరెడ్డి భార్య గుర్రం చిన్నరెడ్డమ్మ(60) గురువారం రాత్రి చంద్రబాబు గురించి టీవీలో వస్తున్న సంఘటనలను చూస్తూ ఆవేదనకు గురై గుండెపోటుతో మరణించినట్లు తెలిపారు. ఆమె కుటుంబం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో కొనసాగుతూ వస్తున్నది. ఆమె కుమారుడు సురేంద్ర రెడ్డి ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ బూత్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. మృతురాలికి తెలుగుదేశం పార్టీ పైన ఎన్‌టీ రామారావుపైన, చంద్రబాబు నాయుడు పైన ఎనలేని అభిమానం కలదని తెలిపారు .చంద్రబాబును అరెస్టు చేసిన నాటి నుంచి ఆమె బాధపడుతూ చంద్రబాబు గురించి ఇతరులకు గొప్పగా చెప్పేదని తెలిపారు. గురువారం రాత్రి చంద్రబాబు గురించి టీవీలో వస్తున్న సంఘటనలను చూస్తూ కుప్పకూలిపోయిందని వెంటనే ఆమెను కుటుంబసభ్యులు రాయచోటికి తీసుకెళ్లగా అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారని తెలిపారు. ఆమె మరణవార్త తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు, రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ రమేష్‌కుమార్‌రెడ్డి, మాజీ టీటీడీ బోర్డు సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబులు ఆమె మృతదేహానికి ఘననివాళులను అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. రెడ్డమ్మ చంద్రబాబు గురించి టీవీలో వస్తున్న సంఘటనలకు ఆవేశానికి గురై గుండెపోటుతో మరణించిందని ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లామని వారు తెలిపారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

– రాష్ట్ర మైనార్టీ కమిషన్ కమిషనర్ ఇక్బాల్ అహ్మద్

కలికిరి, అక్టోబరు 27, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మైనార్టీ కమిషన్ కమిషనర్ డా.ఇక్బాల్ అహ్మద్‌ఖాన్ అన్నారు. శుక్రవారం మండలంలోని అద్దెవారిపల్లె పంచాయతీలో స్థానిక సర్పంచ్ గంగయ్య అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మైనార్టీ కమిషన్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య ఆశయమన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో లక్షలాది మందికి ప్రభుత్వం తరుపున వైద్యసేవలు అందించినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ ఛైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి వైకాపా పార్టీని గెలిపించి మరోసారి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో 313 మంది రోగులకు వైద్యాధికారులు చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలికిరి సహకార బ్యాంక్ అధ్యక్షులు నల్లారి శ్రీకర్‌రెడ్డి, కలికిరి మండలం ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్, జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్, ఎంపీడీవో గంగయ్య వైద్యాధికారులు డా.చిన్నప్ప, డా.కావ్యగంధ, డా.రాజశేఖర్, సీహెచ్‌వో ఇందిరా దేవి, హెల్త్ సూపర్‌వైజర్ హేమలత, వైసీపీ నాయకులు మద్దిరాళ్ల మల్లికార్జున, ఫార్మాసిస్ట్ భారతి, ల్యాబ్‌టెక్నీషియన్ సందీప్, ఏఎన్ఎంలు సరిత, పార్వతి, జయంతి, ఎంఎల్‌హెచ్‌పీలు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, కార్యదర్శి గోవర్ధన్, సచివాలయం సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిలో రూఫ్ వాటర్ స్ట్రక్చర్‌లకు ప్రాధాన్యత

– ఏపీడీ నందకుమార్‌రెడ్డి

తంబళ్లపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో ఉపాధి హామీ పనులలో వర్షపు నీటి నిల్వ కోసం రూఫ్ వాటర్ స్ట్రక్చర్ పనులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఉపాధి హామీ ఏపీడీ నందకుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని కోటకొండ, గుండ్లపల్లి, రేణుమాకులపల్లి, తంబళ్లపల్లె పంచాయతీలలో నిర్మిస్తున్న రూఫ్ వాటర్ స్ట్రక్చర్ పనులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ రూఫ్ వాటర్ స్ట్రక్చర్‌ల నిర్మాణంతో పరిసరాల్లోని వృథాగా పోయే వర్షపు నీరు ఇందులో ంకి భూగర్భ జలాలు పెం పొందుతాయని తెలిపారు. ఇంకా పలుచోట్ల పనులు శరవేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అంనప్ప, ఇంజినీర్ రామన్న, టెక్నికల్ అసిస్టెంట్లు వెంకటరమణ, నాగార్జున, శేఖరమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## వైకాపా మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్

తంబళ్లపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల వైకాపా ఎస్టీ సెల్ అధ్యక్షుడుగా ఆర్ఎస్ తాండాకు చెందిన శంకర్ నాయక్ ఎన్నికైనట్లు జిల్లా వైకాపా ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాసులు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యక్షుడిగా శివానాయక్, సెక్రటరీగా శివా నాయక్, జాయింట్ సెక్రటరీగా తులసీ నాయక్‌ను ఎన్నికయ్యారన్నారు. నూతన కార్యవర్గం మాట్లాడుతూ మాకు పదవులు రావడానికి సహకరించిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు. వారి ఎంపికపై ఎంపీపీ అడ్వకేట్ శంకర్ నాయక్, గంగిరెడ్డిపల్లి సర్పంచ్ తులసీ నాయక్, భద్ర నాయక్, ఒకేలే నాయక్, రవి నాయక్, వైకాపా నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## జగనన్న తోడు లబ్ధిదారుల ఎంపికకు సహకరించండి

– ఏపీఎం గంగాదర్

తంబళ్లపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం చిరు వ్యాపారుల జీవనోపాధి కోసం చేస్తున్న జగనన్న తోడు పథకానికి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఏపీఎం గంగాదర్ సూచించారు. శుక్రవారం ఐకేపీ కార్యాలయంలో ఇండియన్ బ్యాంక్ మేనేజర్ రవికుమార్‌తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఐకేపీ సీసీలు, సంఘ మిత్రలు వీవో సభ్యులు మారుమూల గ్రామాలలో చిరు వ్యాపారాలు, తోపుడు బండ్లు, చేతివృత్తులు చేసే వారిని గుర్తించి వారికి భవిష్యత్తులో జగనన్న తోడు పథకంతో లబ్ధి చేకూరేలా సహకరించాలన్నారు. ఇండియన్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ మహిళా సంఘాలకు ఇప్పటికే బ్యాంకు లింకేజీ ద్వారా ఆరు కోట్లకు పైగా రుణాలు మంజూరు చేశామని తెలిపారు. ఈ సమీక్షలో సీసీలు భవానీ శంకర్, ఆదిలక్ష్మి, బద్రీ అంషీరా బేగం, వీవో లీడర్లు, సంఘ మిత్రలు పాల్గొన్నారు.

## నిజం గెలవాలికు జనసేన సంఘీభావం

మదనపల్లె, అక్టోబర్ 27 ప్రభాతవార్త :



నిజం గెలవాలి అంటూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరీ చేపడుతున్న కార్యక్రమానికి జనసేన పార్టీ రాయలసీమ కన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి సంఘీభావం తెలిపారు. శుక్రవారం తిరుపతి జిల్లా నారావారిపల్లెలో భువనేశ్వరి చేపడుతున్న కార్యక్రమంలో ఆయన పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అరెస్టు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే చంద్రబాబు నాయుడుకు బెయిల్ మంజూరు కాగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో పొత్తుగా పోటీచేసే టిడిపి, జనసేన పార్టీలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సునావుల్లా, గజ్జలరెడ్డప్ప, జగదీష్, గ్రానైట్‌బాబు, మోహన్‌క్రిష్ణ పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ వైస్‌ప్రిన్సిపాల్‌గా వేలాయుదన్

మదనపల్లెక్రైం, అక్టోబర్ 27 ప్రభాతవార్త :



మదనపల్లె రూరల్ మండలం వలసపల్లె వద్ద ఉన్న జవహర్ నవోదయ విద్యాలయ వైస్ ప్రిన్సిపాల్‌గా టి.వేలాయుదన్ నేడు బాధ్యతలు స్వీకరించారు. ఇతను 1990నుంచి 1997వరకు బూటాన్‌లో ఉపాధ్యాయునిగా, 1997నుంచి 2000ల వరకు అరుణాచల్ ప్రదేశ్‌లోని నవోదయలో పిజిటి ఇంగ్లీష్, 2000నుంచి 2003వరకు అస్సాంలో 2009-2021లో చిత్తూరు వలసపల్లె నవోదయలో, 2021-23లో సత్యసాయి జిల్లా లేపాక్షి నవోదయలో పనిచేసే పదోన్నతిపై జవహర్‌నవోదయ విద్యాలయం, వలసపల్లె వైస్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టారు. వేలాయుధన్‌ను అధ్యాపక బృందం, అధ్యాపకేరత బృందం, పూర్వ విద్యార్థులు అభినందించారు.

## మాజీ మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన టిడిపి నాయకులు

రామసముద్రం, అక్టోబర్ 27 ప్రభాతవార్త :



రామసముద్రం మండల టిడిపి నాయకులు జయరామ్‌నాయుడుతో కలసి శుక్రవారం మాజీ మంత్రి కొల్లు రవీంద్రను కలిశారు. మండల టిడిపి పటిష్టతపై వారిని అడిగి తెలుసుకొన్నారు. 2024లో రాబోయే ఎన్నికల్లో మండలంలోని ప్రజలు బ్రహ్మరథం పట్టనున్నట్లు జయరామ్‌నాయుడు రవీంద్రకు వివరించారు. జయరామ్‌నాయుడుతో పాటు మండల నాయకులు క్రిష్ణంరాజు, మాజీ జడ్పిటిసి శివకుమార్, మాజీ సర్పంచ్ చలపతినాయుడు, డాక్టర్ శివ, చంద్ర, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఇంటివద్దకే వైద్యం : ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, అక్టోబర్ 27 ప్రభాతవార్త :



ఇంటివద్దే వైద్యం అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శుక్రవారం రూరల్ మండదలంలోని అంకిశెట్టిపల్లె, మున్సిపాలిటి పరిధిలోని బాకావానితోట సచివాలయ పరిధిల్లో జగనన్నఆరోగ్య సురక్ష వైద్యక్యాంపులను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరిని ఆరోగ్యవంతులుగా చూడాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం అన్నారు. గతంలో ఏదైనా జబ్బు వస్తే పట్టణాలకు వెళ్లి వైద్యం చేసుకునేవారు. అలా కాకుండా ప్రస్తుతం ఎలాంటి జబ్బు వచ్చినా ఇంటివద్దే చికిత్సలు చేసుకునే అవకాశాన్ని ముఖ్యమంత్రి కల్పించారని కొనియాడారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి పెద్దపీట వేశారన్నారు. ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యక్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంకిశెట్టిపల్లెలో వైసిపి యువనాయకులు రెడ్డిప్రసాద్, రెడ్డిశేఖర్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు అంకిశెట్టిపల్లెలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దండు కరుణాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి రమణ, ఎండిఓ భానుప్రసాద్, సర్పంచ్ శరత్‌రెడ్డి, వైసిపి నాయకులు వెలుగుచంద్ర, మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో కరువును అంచనా వేయాలి

పీకేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి

మదనపల్లె, అక్టోబర్ 27 ప్రభాతవార్త :



అన్నమయ్య జిల్లాలో కరువు పరిస్థితులను అంచనా వేసి కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు క్రిష్ణప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం కోళ్ళబైలు పంచాయితీ సచివాలయ పరిధిలో రాష్ట్ర సమితి పిలుపు మేరకు నియోజకవర్గ అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్నమయ్యజిల్లాను తక్షణం కరువు జిల్లాగా ప్రకటించి యుద్దప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలన్నారు. వర్షాభావ పరిస్తితుల వల్ల జిల్లాలో ఎక్కువుగా కరువు నెలకొందన్నారు. వ్యవసాయ కూలీలను ఆదుకొని వలసలు పోకుండా నివారించాలన్నారు. అదే విధంగా పశుగ్రాసం సరఫరా చేసి పశువులను ఆదుకోవాలన్నారు. ఉపాధి పనులు కల్పించి కూలీలను ఆదుకోవాలన్నారు. అనంతరం సచివాలయ విఆర్ఓకు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, రామక్రిష్ణ, గంగిరెడ్డి, బాలునాయక్, కుమార్, నవీన్ పాల్గొన్నారు.

## 6908ఎకరాల ఈ క్రాప్ బుకింగ్

రామసముద్రం, అక్టోబర్ 27 ప్రభాతవార్త :



రామసముద్రం మండలంలో ఖరీప్ సీజన్‌లో సాగు చేసిన 6908ఎకరాలను ఈ క్రాప్ బుకింగ్ చేసినట్లు రామసముద్రం ఏఓ మోహన్‌కుమార్ తెలిపారు. ఈ క్రాప్ బుకింగ్ చేసిన రైతుల ముసాయిదా జాబితాను మండలంలోని ఆర్‌బికే కేంద్రాలలో నోటీసు బోర్డుల్లో వేసినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 26నుంచి 29వ తేది వరకు రైతులు పంటలు సాగు చేసి ఉండి ఈ క్రాప్ బుకింగ్‌లో నమోదుకాక అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేయవచ్చునని ఆయన సూచించారు. ఈక్రాప్ బుకింగ్ జాబితాల్లో తమ పేర్లు ఉన్నాయో లేదా ఆర్‌బికే కేంద్రాల్లో తమ పేర్లను పరిశీలించుకోవచ్చునని ఏఓ రైతులను కోరారు. సవరణ కోసం ఇది ఆఖరి అవకాశం తుదిజాబితా ప్రదర్శన తరువాత ఎటువంటి మార్పులు, చేర్పులు చేయబడవని తెలిపారు.

## నక్కలదిన్నెలో కార్డెన్ సెర్చ్

మదనపల్లెక్రైం, అక్టోబర్ 27 ప్రభాతవార్త :



పట్టణంలోని నక్కదిన్నెలో ఒకటవ పట్టణ పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సర్చ్‌లో భాగంగా ప్రతి ఇంటిని పరిశీలించి, రికార్డులు లేని ఆరు ద్విచక్రవాహనాలను సీజ్ చేశారు. ఈ కార్డెన్‌సెర్చ్‌లో పాల్గొన్న డిఎస్‌పి కేశప్ప మాట్లాడుతూ నక్కలదిన్నె తాండాలో గతంలో ఆరు పర్యాయాలు ఈ సర్చ్ కార్యక్రమం నిర్వహించామని, అప్పుడు నాటుసారా, కర్నాటక మద్యం పట్టుబడినట్లు తెలిపారు. ప్రస్తుత దాడుల్లో రికార్డు లేని వాహనాలు పట్టుబడ్డాయని తెలిపారు. తాండాలో లంబాడి ప్రజల్లో మార్పు వచ్చిందని డిఎస్‌పి తెలిపారు. ఇకపై తరచూ కార్యంసీలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సిఐ మహబూబ్‌బాషా, తాలూకా సిఐ సత్యనారాయణ, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## బెయిల్‌తో పాటు సంపూర్ణ ఆరోగ్యం చంద్రబాబుకు సిద్దించాలి



వాల్మీకిపురం, అక్టోబరు 27 ప్రభాతవార్తః

తెదేపా జాతీయ అధ్యక్షు లు నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ శు క్రవారం స్థానిక ఇబ్రహీం ఖా ద్రీ దర్గాలు చంద్రబాబుకు బెయిల్‌తో పాటు సంపూర్ణఆరో గ్యం సిద్దించాలని కోరుతూ తెదేపా నాయకులు ప్రత్యేక ప్రార్ధనలుతో పాటు దర్గాకు చదివింపులు చేశారు. ఈసందర్భంగా తెదేపా రాష్ట్ర బీసీ సెల్ అదికార ప్రతినిధి వల్లిగట్ల వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జునరెడ్డిలు మాట్లాడుతూ ఆక్రమణలు, అక్రమాలకు దోపిడీలకు నిలయంగా మారిందన్నారు. రాష్టంలో అధికార దుర్వినియోగ పాలన కొనసాగుతుందని, ప్రతిపక్షాల గొంతుల ను నొక్కే పనిలో అధికార పార్టీ ముందుకెళుతుందన్నారు. ఇది ఎంతోకాలం సాగదని త్వరలోనే అధికార పార్టీ నాయకులుకు ప్రజలే బుద్ధిచెబుతారన్నారు. రాబోవు ఎన్నికల్లో అధికార పార్టీని సాగనంపేందుకు ప్రజలు సిద్ధమైయ్యారన్నా రు. కార్యక్రమంలో తెదేపా నాయకులు రాజేంద్రాచారి, రామకష్ణ, సయ్యద్‌బాషా, చాను, కువైట్‌సయ్యద్ బాషా, యూసఫ్, సాదిక్, కమల్‌బాసా, చంద్రమౌళి, పీవీ.నారాయణ, ఆనందరెడ్డి, జంషీద్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి నియమాలు, సైబర్‌క్రైమ్‌లపై అవగాహణ సదస్సు

సిఐ మహబూబ్‌బాషా

మదనపల్లెక్రైం, అక్టోబర్ 27 ప్రభాతవార్త :



రోడ్డు భద్రత, రహదారి నియమాలపై ప్రతి వాహనదారుడు నియమ నిబంధనలు పాటించాలని సిఐ మహబూబ్ బాషా తెలిపారు. శుక్రవారం స్థానిక విజయభారతి పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ కరస్పాండెంట్ సేతు ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రాఫిక్, సైబర్ క్రైమ్ అవేరెనెస్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ అమ్మనాన్నలతో చెప్పండని ద్విచక్రవాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించమని, రహదారి నియమాలు పాటించి విలువైన ప్రాణాలు కాపడుకోవాలని విద్యార్థులకు ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పోలీసుల అమరవీరులకు నివాళులర్పిస్తూ వారి త్యాగఫలమే నేటి సుఖజీవనమని తెలిపారు. సైబర్ క్రైమ్ నిపుణులు సయ్యద్‌హుస్సున్ ప్రస్తుతం జరుగుతున్న నేరాలపై అప్రమత్తంగా ఉండాలని వాటిని ఎలా ఎదుర్కోవాలో ఆయన విద్యార్థులకు వివరించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు అప్పినపల్లి భాస్కరాచారి చేతుల మీదుగా అతిధులకు జ్ఞాపికలను అందజేశారు.సమావేశంలో కరస్పాండెంట్ సేతు, ఎంఈఓ రాజగోపాల్, చల్లపల్లె నరసింహారెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ రామ్మూర్తి, గుడ్‌విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్‌కుమార్, అధ్యాపక బృందం. విద్యార్థులు పాల్గొన్నారు.

## బతుకుదెరువు కోసం రాష్ట్రాలు దాటారు... పూలు అమ్మితేనే బతుకు...

రామసముద్రం, అక్టోబర్ఖ 27 ప్రభాతవార్త :



ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన చిన్న పిల్లలు వారి బతుకుదెరువు కోసం రాష్ట్రాలుదాటి వచ్చారు. ఇక్కడ రంగులు పూలు, కాగితాలను అమ్ముతూ జీవనాన్ని పొందుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని వారనాసి జిల్లాలో నివాసం ఉంటున్న ఆర్పిసింగ్ కుటుంబీకులు గత కొద్దిరోజులుగా చిన్న పిల్లలతో కలిసి రంగుల పూలను అమ్ముతున్నారు. వీరు రామసముద్రంలోని ప్రతి వీధి తిరుగుతూ వీటిని అమ్మూతూ కడుపు నింపుకొంటున్నారు. తలపైన మోయలేని పూలను బుట్టలో ఉంచి వీధుల వెంట తిరుగుతున్న ఈ చిన్నారులు చూడ ముచ్చటగా ఉన్నారు. రంగు రంగుల ఈ పూలబుట్టను..ఆ చిన్నారులను చూసి అయ్యోపాపం అంటూ... బతుకుదెరువుకోసం చేయాలి తప్పదని నిట్టూర్చుతున్నారు.

## 7147ఎకరాల ఈ క్రాప్ బుకింగ్

ఏఓ నాగేంద్ర ప్రసాద్

మదనపల్లె, అక్టోబర్ 27 ప్రభాతవార్త :

మదనపల్లె మండలంలో ఖరీప్ సీజన్‌లో సాగు చేసిన 7147.70ఎకరాలను ఈ క్రాప్ బుకింగ్ చేసినట్లు మదనపల్లె మండల వ్యవసాయ అధికారి నాగేంద్రప్రసాద్ తెలిపారు. ఈ క్రాప్ బుకింగ్ చేసిన రైతుల ముసాయిదా జాబితాను మండలంలోని ఆర్‌బికే కేంద్రాలలో నోటీసు బోర్డుల్లో వేసినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 26నుంచి 29వ తేది వరకు రైతులు పంటలు సాగు చేసి ఉండి ఈ క్రాప్ బుకింగ్‌లో నమోదుకాక అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేయవచ్చునని ఆయన సూచించారు. ఈక్రాప్ బుకింగ్ జాబితాల్లో తమ పేర్లు ఉన్నాయో లేదా ఆర్‌బికే కేంద్రాల్లో తమ పేర్లను పరిశీలించుకోవచ్చునని ఏఓ రైతులను కోరారు. సవరణ కోసం ఇది ఆఖరి అవకాశం తుదిజాబితా ప్రదర్శన తరువాత ఎటువంటి మార్పులు, చేర్పులు చేయబడవని తెలిపారు.

## మిట్స్‌లో అధ్యాపకుల సమావేశం

కురబలకోట, అక్టోబర్ 27 ప్రభాతవార్త:



మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం అధ్యాపకుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ప్రిన్సిపాల్ యువరాజ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎంబెడెడ్ సిస్టంలో పరిశోధనలపై వివరించడం జరిగిందన్నారు. ఎంబెడెడ్ సిస్టింలో అనేక పరిశోధనలతో రోజు రోజుకు టెక్నాలజీ మెరుగుపడుతున్నదని, వీటి గురించి విద్యార్థులకు మనం ఎప్పటి కప్పుడు అప్‌డేట్ చేస్తూ ఉండాలని తెలిపారు. ప్రపంచం మరింత డిజిటల్‌గా కనెక్ట్ చేయబడి, ఆటోమెటెడ్‌గా మారుతోందని, ఇది సాధ్యమయ్యేది ఎంబెడెడ్ సిస్టం ద్వారానే అన్నారు. ఏటిఎం యంత్రాలు, గ్లోబల్ పొజిషనింగ్ సిస్టిం, ఫిట్‌నెస్ ట్రాకర్స్, టెలివిజన్, మెడికల్, మొదలైనవి కూడా ఎంబెడెట్ సిస్టం ద్వారానే అన్నారు. మన కళాశాలకు స్విట్జర్లాండ్‌లోని హెచ్‌ఈఐజీవీడి ఇన్‌స్ట్యూట్‌లోని రీకాన్ఫిగరబుల్ ఎంబెడెడ్ డిజిటల్ సిస్టిం ప్రొఫెసర్ సెడ్రిక్ బోర్నాండ్ కళాశాలను సందర్శించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ గౌతం చక్రవర్తి, సీనియర్ మేనేజర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నడివీధి గంగమ్మకు ప్రత్యేక పూజలు

రామసముద్రం, అక్టోబర్ 27 ప్రభాతవార్త :



గ్రామాల్లో ఒకప్పుడు నడివీధి గంగమ్మకు పూజలు చేసి బండారుపెట్టి పిల్లలకు తట్టు, అమ్మవారు, జ్వరాలు వంటివి సోకేవికావు. ఇప్పుడు ఆసుపత్రులు, వైద్యశాలలు అధికమై రాను రాను పురాతన శాస్త్రాలు కనుమరుగు అయిన సమయంలో గుర్తు చేసుకొంటూ రామసముద్రం మండలంలో వందేళ్ళ చరిత్ర కలిగిన నడివీది గంగమ్మకు ప్రత్యేకంగా పూజలు చేశారు. పూజలు చేయడమే కాకుండా పలువరిని పిలిచి అమ్మవారి పేరున అన్నదానం చేశారు. దీంతో గ్రామస్థులు ప్రత్యేకంగా గంగమ్మగా పోల్చుకొన్న రాతిని నీటితో శుభ్రం చేసి, పసుపు, కుంకుమ చల్లి, వేపాకు, పూలహారాలు వేసి కర్పూర హారతులు పట్టి, పెరుగుతో కలిపిన చల్లను అమ్మవారి ముందరపెట్టి ప్రతి భక్తునికి పంచారు. దీంతో కనుమరుగైన ఈ సంస్కృతిని గుర్తు చేసుకొంటూ గ్రామంలో గంగమ్మను దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గందోడి ఆంజప్ప, శ్యామప్ప, రామచంద్ర, రాము, వెంకటేష్, గ్రామస్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మత్తుపదార్థాల గురించి విద్యార్థులకు అవగాహన



పీలేరు, అక్టోబరు 27 ప్రభాతవార్తః

అన్నమయ్య జిల్లా ఎస్ ఈబీ అడిషినల్ ఎస్పీ డాక్టర్ రాజ్‌కమల్ ఆదేశాల మేరకు స్థానిక శ్రీచైతన్య జూనియర్ కళాశాల నందు విద్యార్థులకు మత్తుపదార్థాలపై సీఐ గురుప్ర సాద్ అవగాహన కల్పించారు. అలాగే వాటి వల్ల కలిగే లాభాలు, నష్టాలు, కేసులు, శిక్షలు గురించి తెలియజే శారు. పీలేరు ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా గంజాయి, నాటుసారాయి లాంటి మత్తు పదార్థాలు అమ్మడం, తాగడం, రవాణా చేయడం వంటి అసాంఘి క కార్యక్రమాలు చేపడితే కఠిన శిక్షలు విధించబడునన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సై లక్ష్మీనరసయ్య, సిబ్బంది,శ్రీ చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ నాగార్జునరెడ్డి, వారి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్‌డే

– జిల్లా ఎస్పీ సిద్ధార్ధ్ కౌశల్

కడప క్రైం, అక్టోబరు 27, ప్రభాతవార్త:



పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవెన్స్‌డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు, ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది మొత్తం 18 మంది బదిలీలు వ్యక్తిగత, స్పౌస్, చిల్డ్రన్స్ మెడికల్ సమస్యల గురించి ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. సిబ్బంది ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు.

## పీలేరులో శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు

సీఐ మోహన్‌రెడ్డి



పీలేరు, అక్టోబరు 27 ప్రభాతవార్తః

పీలేరు పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ప్రజలకు, ఎటువంటి హాని జరిగిన కఠిన చర్యలు తప్పవని, పీలేరు సీఐ మోహన్‌రెడ్డి, ఎస్సై నరసింహులు తెలిపారు. గురువారం రాత్రి జర్నలిస్టు కాలనీలో బాబు అనే వ్యక్తి మద్యం సేవించి పలువురిని నానా దుర్భాషలాడుతూ హంగామా చేసినట్లు తెలియడంతో అక్కడే నివాసం ఉన్న జర్నలిస్టులు వారిని మందలించడంతో వారిపై కూడా దౌర్జన్యం చేసి నాకు కూడా నాయకులు ఉన్నారు. ఏమి రాసుకుంటారో రాసుకోండని బెదిరించినట్లు స్థానిక మీడియా వారు పోలీసులకు పిర్యాదు చేశారని ఫిర్యాదును ఆదారంగా స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్‌తో పాటు మరోసారి చట్టానికి విఘాతం కల్పిస్తే కేసు నమోదు చేస్తామని వారు తెలిపారు. బాబును బైండవర్ కేసు కింద సరెండు చేసుకుని తొలివిడతగా మందలించి వదిలినట్లు పోలీసులు తెలిపారు.

## టపాకాయల దుకాణాల స్థలాన్ని పరిశీలించిన అధికారులు



పీలేరు, అక్టోబరు 27 ప్రభాతవార్తః

పట్టణంలో టపాకాయల విక్రయ దుకాణాలు ఏర్పాటుచేసే స్థలాలు స్థానిక మార్కెట్‌యార్డు, బోడుమల్లువారిపల్లె సమీపంలోని జాతీయ రహదారిపక్కన స్థలాన్ని రెవెన్యూ, పోలీసు,అగ్నిమాపక దళం విద్యుత్‌శాఖ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా తహశీల్దారు ధనుంజయలు మాట్లాడుతూ పట్టణంలో టపాకాయలు విక్రయానికి 16 దుకాణాలకు మాత్రమే అనుమతి ఇచ్చామన్నారు. స్థానిక మార్కెట్‌యార్డు ఆవరణంలో 14 దుకాణాలు, బోదుమల్లువారిపల్లె సమీపంలోని జాతీయ రహదారి పక్కన 2 దుకాణాలకు అనుమతి ఇచ్చామన్నారు. దుకాణదారుల యజమానులతో మాట్లాడుతూ వ్యాపారస్తులు దుకాణం దుకాణంకు మద్య మూడు మీటర్ల దూరం ఉండాలని దుకాణాలన్నీ ఎల్ ఆకారంలో ఉండాలని అగ్నిమాపక, విద్యుత్‌శాఖకు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవ్వరికి ఎటువంటి ఇబ్బందలు లేకుండా మంచి వాతావరనంలో పండుగ జరుపుకోవాలన్నారు. పీలేరు అగ్నిమాపక దళ అధికారి షేక్ మస్తాన్ మాట్లాడుతూ ప్రతి దుకాణ యజమాని ముందస్తు జాగ్రత్తగా 200లీటర్ల సామర్థ్యం గత రెండు డ్రమ్ములు, ఇసుక 10 బక్కెట్లు, 2 ఫైర్ ఎక్స్టింగ్ గిషర్లు తయారుగా ఉంచుకోవాలని అన్నారు. విద్యుత్ వైర్లు దుకాణానికి పైభాగంలో వచ్చేలా చూడాలని, టాపాకాయలు కొనుగోలు దారుల వాహన పార్కింగ్ స్థలం దూరంగా ఏర్పాటుచేయాలన్నారు. ఈకార్యక్రమంలో అర్బన్ సీఐ మోహన్‌రెడ్డి, విద్యుత్‌శాఖ ఏఈ పురుషోత్తం, రాజంపేట ఎంపీపీఆర్వో ఉదయ్‌కుమార్, ఆనంద, బుక్‌స్టాల్ సంజీవయ్య, వీఆర్వోలు యర్రయ్య, వెంకటరమణ, శిల్ప, కవిత, సర్వేయర్ రెడ్డెప్ప, విజయ్‌కుమార్, దుకాణాల యజమానులు విక్రయదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కలకడ, అక్టోబరు 27 ప్రభాతవార్తః



మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల పట్ల ఎంతో దడ సంకల్పంతో రాష్ట్ర అభివద్ధి కోసం ప్రవేశ పెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాదరణ పొందుతున్నదని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఏస్థాయిలో ఏవర్గాలకు చెందుతున్నాయో ఏమాత్రం అందుతున్నాయో అనే అంశంపై ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. మండలంలో అడుగడుగునా ఆత్మీయ పలకరింపులు ఇంటింటా ఆశీర్వచనాలు ఎదురేగి స్వాగతాలు పలికారు. ప్రతి ఇంటికి అభివద్ధి ఫలాలు అందిస్తున్న ప్రభుత్వం ఈదేశంలో ఏకైక ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అని తెలిపారు. రాష్టంలోనే గడప గడపకు మన ప్రభుత్వకార్యక్రమాన్ని నియోజకవర్గ శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి ప్రతి గడప తొక్కుతూ ప్రతి పేదవాని సమస్యను తెలుసుకుని వెంటనే అక్కడికక్కడే పరిష్కరిస్తూ ముందుకు కొనసాగిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి రవికుమార్, సింగిల్ విండో ప్రెసిడెంట్ వెంకటరమణారెడ్డి, పార్టీ కన్వీనర్ కమలాకర్‌రెడ్డి వైసీపీ నాయకులు, సౌకత్ అలీఖాన్, వెంకటరమణ , రవికుమార్, ప్రకాష్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, నాయకులు మండల స్థాయి అధికారులు, సెక్రటరీ షబానాబాను, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

## శాంతియుత ర్యాలీ



పీలేరు, అక్టోబరు 27 ప్రభాతవార్తః

పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దురాక్రమణ దాడులకు నిరసనగా పీలేరు ముస్లీం మైనారిటీ జేపీసీ ఆధ్వర్యంలో జెండామాను నుంచి గాంధీ సర్కిల్ వరకు శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. నిరాశ్రయులైన ఇజ్రాయిల్‌ను మానవతా దక్పధంతో ఆశ్రయం ఇచ్చిన పాలస్తీయునులపై ఇజ్రాయిల్ అవలంభిస్తున్న తీరును తప్పు పట్టారు. తదనంతరం పాలస్తీయునుల కొరకు దువా పాటించారు. ఈకార్యక్రమంలో మసీదు ముతవల్లీలు, ఇమాములు, ముస్లీం యువత వివిధ రాజకీయ పార్టీల నాయులు, మాలమహానాడు సభ్యులు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాల గోడపత్రిక ఆవిష్కరణ



బద్వేలు అర్బన్, అక్టోబర్ 27 ప్రభాతవార్త :

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న చెకుముకి సైన్స్ సంబరాల గోడపత్రికలను శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో జన విజ్ఞాన వేదిక ఇలాంటి సంబరాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ సలహాదారులు చింతంరెడ్డి రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు శివప్రసాద్‌లు మాట్లాడుతూ ఈ సైన్స్ సంబరాలలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల్లో 8,9,10వ తరగతులు చదువుతున్న విద్యార్థులు పాల్గొంటారని తెలియజేశారు. పాఠశాల స్థాయి పరీక్ష నవంబర్ 10న, మండలస్థాయిలో నవంబర్ 30న , జిల్లా స్థాయిలో డిసెంబర్ 17న, అలాగే రాష్ట్ర స్థాయిలో జనవరి 27,28 తేదిలలో జరుగుతాయన్నారు. ఈ సంబరాలలో సైన్స్ ప్రయోగాలు, మ్యాజిక్ లాంటి క్యాక్రమాలు ఉంటాయన్నారు.ఈ అవకాశాన్ని అన్ని ప్రభుత్వ, ప్రైవేలు పాటశాలల వారు పాల్గొనాలన్నారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయు రామ్మోహన్ బాబు, ఉపాధ్యాయులు కరిముల్లా, సుభాష్ చంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి, రమేష్ రాజా, దేవానందం, జాన్ వెస్లి తదితరులు పాల్గొన్నారు.

## ఈ క్రాప్ బుకింగ్ పై సోషల్ ఆడిట్ గ్రామ సభ

గోపవరం,అక్టోబర్ 27 ప్రభాతవార్త;



ఈ క్రాప్ బుకింగ్ పై సోషల్ ఆడిట్ గ్రామ సభలను శు క్రవారం నిర్వహించారు. ఎంఎస్ఒ మర్రిపాటి నాగరాజ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.బ్రాహ్మణపల్లె, రాచాయిపేట,టి సండ్రపల్లెలలో ఆయా గ్రామాల రైతుల సమక్షంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.అనంతరం ఆయన మాట్లాడుతూ సర్పంచులు,ఎంపిటిసిలు,గ్రామ పెద్దలూ,రైతుల సమక్షంలో ఆడిట్ జాబితాను చదివి వినిపించడం జరిగిందన్నారు.వ్యవసాయాధికారి అరవిందనాయక్ మాట్లాడుతూ ఆయా గ్రామాలకు చెందిన రైతులకు అభ్యంతాలు ఏవైనా ఉంటే వెంటనే తెలపాలన్నారు.అదే విదంగా రానున్న రోజులల్లో దాన్యం కొనుగోలు,నష్టపరిహారం,రైతు బరోసా,లాంటి తదితర ప్రభుత్వ పధకాలు అమలు కావాలంటే తప్పని సరీగ్గా ఈ క్రాప్ బుకింగ్ చేయించాలన్నారు.అదే విదంగా ప్రతి రైతూ ప్రభుత్వ పధకాలపై అవగాహనను పెంపొందించు కోవాలన్నారు.కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ

ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 27, ప్రభాతవార్త:



ఈనెల 28న ప్రొద్దుటూరు పట్టణంలో సామాజిక సాధికార బస్సు యాత్ర ప్రారంభం కానున్న సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ పోలీసు అధికారులతో త్రీ టౌన్ పీఎస్‌లో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సు యాత్ర జరిగే వైవీ ఆర్ కల్యాణ మండపం, రామేశ్వరం, ఉమేష్‌చంద్ర సర్కిల్, గాంధీ రోడ్డు, విజయ్‌కుమార్ సర్కిల్, రాజీవ్ సర్కిల్, పుట్టపర్తి సర్కిల్ వరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. బహిరంగ సభ జరిగే పుట్టపర్తి సర్కిల్ వద్ద ఏర్పాటు చేయాల్సిన భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అనపు ఎస్పీ ఎస్ఎస్ఎస్‌వీ కృష్ణారావు, జమ్మలమడుగు డీఎస్పీ నాగరాజు, ఏఆర్‌డీఎస్పీ రమణయ్య, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ వెంకటకుమార్, ప్రొద్దుటూరు పట్టణంలోని సీఐలు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న జగన్ ప్రభుత్వం

– జనసేన ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ సుంకర శ్రీనివాస్

కడప కార్పొరేషన్, అక్టోబరు 27, ప్రభాతవార్త:



రాష్ట్ర అభివృద్ధి కాంక్షించి, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని సాగనంపడం కోసమే టీడీపీతో జనసేన పొత్తు పెట్టుకుందని ఉమ్మడి కడప జిల్లా కోఆర్డినేటర్, కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి సుంకర శ్రీనివాస్ స్పష్టం చేశారు. 14 ఏళ్ల పాటు సీఎంగా పని చేసి, 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం గడించిన విపక్ష నేత చంద్రబాబునాయుడును ఆధారాలు లేకుండా అరెస్టు చేయడం దారుణమన్నారు. కడప జిల్లా పర్యటనకు విచ్చేసిన జనసేన రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములును శుక్రవారం కడప జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు ఆమంచి స్వాములు, సుంకర శ్రీనివాస్‌లు విలేకరులతో మాట్లాడుతూ ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమలో కూడా జనసేనకు ప్రజల్లో ఆధరణ ఉందన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని విమర్శించారు. వైకాపా నాయకులు దోచుకుని దాచుకుంటున్నారని ఆరోపించారు. సామాన్య ప్రజలకు ఎటువంటి మేలు జరగలేదని విమర్శించారు. విద్యుత్తు ఛార్జీలు షాక్ కొడుతున్నాయని ఇసుక రేటు అధికంగా పెరిగిందని దుయ్యబట్టారు. తిండి, ఆరోగ్యం, విద్య సామాన్యులకు అందుబాటులో లేవన్నారు. రాష్ట్రంలో రోడ్లు అధ్వానంగా మారాయి. మౌలిక వసతులు లోపించాయని పేర్కొన్నారు. జనసేన అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజానీకానికి సుపరిపాలన అందిస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి సురేష్‌బాబు, కడప జిల్లా జనసేన సేవాదల్ కోఆర్డినేటర్ పండ్రా రంజిత్ కుమార్, పత్తి విష్ణు, బోరెడ్డి నాగేంద్ర, గజ్జల సాయి, ఉంగరాల విజయ్, సుధీర్, లోకేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జనం కోసమే సీఎం జగన్ పాలన

– కుమ్మరాంపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

వేంపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్త :



జనం కోసమే సీఎం వైఎస్ జగన్ పాలన లక్ష్యమని జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవికు మార్‌రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టరు కె.చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రిలు అన్నారు. వేంపల్లె మండల పరిధిలోని కుమ్మరాంపల్లెలో శుక్రవారం తహసీల్దారు ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో జగన న్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సీఎం జగన్ పాలన అందరికీ ఆదర్శంగా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. ప్రజారోగ్యం దృష్ట్యా ప్రజల వద్దకే మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. స్పెషలిస్టు వైద్యులతో కావాల్సిన వైద్యసేవలు అందిస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైకాపా ప్రభుత్వం సుపరిపాలన కొనసాగుతోందన్నా రు. విద్య, వైద్యం, ఉపాధి పట్ల సీఎం జగన్ చిత్తశుద్ధి కలిగి ఉన్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి సోమశేఖర్‌రెడ్డి, సర్పంచి మునేష్, మాజీ సర్పంచి రామాం జనేయులురెడ్డి, ఉప సర్పంచి మల్లేష్, స్పెషలిస్టు డాక్టర్లు స్వాతిసాయి, లక్ష్మిప్రియ, మమతప్రియ, పూజిత, ఆనంద్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోండి

– మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్

రాయచోటి రూరల్, అక్టోబరు 27, ప్రభాతవార్త:

రాయచోటి మున్సిపల్ పరిధిలో కె.రామాపురం, బండ్లపెంట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరుగుతున్న మెడికల్ క్యాంప్‌లు 21వ వార్డు కౌన్సిలర్ సబిత, 32వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీదేవితో కలిసి పరిశీలించారు. అనంతరం వైద్య పరీక్షలు అందుతున్న సేవలపై కమిషనర్, కౌన్సిలర్లు ఆరా తీశారు. వీరితో పాటు క్యాంప్‌లలో పాల్గొన్న టీపీవో లక్ష్మీ, మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున, స్థానిక నాయకులు మహేష్, బుజ్జిబాబు, ఖాదర్‌వలీ, మెడికల్ అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది, ఏఎన్ఎంలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పంట నమోదు గురించి సామాజిక తనిఖీ కోసం గ్రామ సభలు

జమ్మలమడుగు, అక్టోబరు 27, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలోని పెనికలపాడు-1, శెట్టివారిపల్లె ఆర్‌బీకేల్లో ఖరీఫ్ 2023 పంట నమోదుకు సంబంధించి తుది ముసాయిదా గ్రామ సభ సమావేశంలో ఏడీఏ వి.వెంకట సుబ్బమ్మ గ్రామ మరియు తహసీల్దార్ జి.వెంకటేశ్వర్లు పాల్గొన్నట్లు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఏడీ వెంకట సుబ్బయ్య, తహసీల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నట్లు వ్యవసాయాధికారి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట నమోదు గురించి గ్రామాల్లో పంట నమోదు జాబితాలను అందరూ సవరణలు చేసుకోవాలని రైతులకు తెలిపారు. తప్పులుంటే సర్దుబాటు చేయించుకోవాలని కోరారు. ఈకేవైసీ చేయించుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. రైతులు పాల్గొన్నారు.

## ముగిసిన పంట నమోదు ప్రక్రియ

– మొదలైన గ్రామ సభలు

దువ్వూరు, అక్టోబరు 27, ప్రభాతవార్త:



మండల పరిధిలో 2023 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంట నమోదు ప్రక్రియ పూర్తయిందని మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు ఖరీఫ్ సీజన్‌లో మండలంలో 3025 మంది రైతులు 7197 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేశారని తెలిపారు. రైతులందరూ ఈకేవైసీ నమోదు జరిగిందన్నారు. ఈ రైతుల జాబితాను శుక్రవారం నుంచి 29 వరకు రైతు భరోసా కేంద్రాల్లో ఆయా వ్యవసాయ సిబ్బంది ప్రచురణ చేస్తారన్నారు. మండలంలో మొక్కజొన్న 223 ఎకరాల్లోను, వరి 1870 ఎకరాల్లో, ఉల్లి 2430 ఎకరాల్లో, వేరుసెనగ 530 ఎకరాల్లో, జొన్న 136 ఎకరాల్లో, పసుపు 228 ఎకరాలు, కంది 34 ఎకరాల్లో పంటలు సాగు చేసినట్లు తెలిపారు. గ్రామ సభలో పంట నమోదు వివరాలు, పంట పేరు, సాగు విస్తీర్ణం వివరాలను గ్రామ వ్యవసాయ సహాయకులు చదివి వినిపిస్తారని తెలిపారు. ఈనెల 28 వరకు రైతు భరోసా కేంద్రాల్లో సామాజిక తనిఖీకి పంట నమోదు వివరాల జాబితా ప్రదర్శిస్తామన్నారు. పంట నమోదు వివరాలు తప్పుగా సరిచేస్తే సరిద్దే అవకాశం ఉందన్నారు. రైతులు తమ పంటను వేరే పంటగా సాగు చేసి నమోదు ఉంటే ఆ వివరాలు సహాయకునికి తెలపాలన్నారు. దువ్వూరు ఆర్‌బీకేలో పంట నమోదు జాబితాను ఆయన ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వీఏఏ చరణ్, రైతులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్షలో 574 మందికి వైద్య చికిత్సలు

దువ్వూరు, అక్టోబరు 27, ప్రభాతవార్త:



మండల పరిధిలోని చింతకుంట గ్రామ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 574 మందికి వైద్య చికిత్సలు నిర్వహించినట్లు డా.షమీరా తెలిపారు. ఈ వైద్యశిబిరంలో కడపకు చెందిన స్పెషలిస్టు డాక్టర్లు దీపక్ టోనీరాజ్, శ్రీను అనే వైద్యులు ప్రత్యేక వైద్యసేవలు చేశారు. చింతకుంట, బయనపల్లె, అంబేద్కర్ నగర్ వాసులకు పరీక్షలు చేసి వారి పరిస్థితి తెలిపామన్నారు. వీరిలో నలుగురికి ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ వైద్యం చేయించుకునేందుకు రెఫర్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డా.వికసిత, తహసీల్దార్ రమాకుమారి, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రనమాదంలో ఒకరు మృతి

దువ్వూరు, అక్టోబరు 27, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కడప-కర్నూలు జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ముగ్గురికి గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. దువ్వూరు మండలం చల్లబసాయిపల్లెకు చెందిన భాస్కర్(36) అనే వ్యక్తి మోటారు సైకిల్‌పై వెళ్తుండగా దువ్వూరు మండలం అరుంధతీనగర్‌కు చెందిన రఘువర్మ, నరసింహులు, మాణిక్యమ్మలు మోటారు సైకిల్‌పై వెళ్తుండగా 2 మోటారు సైకిళ్లు ఢీకొన్నాయి. దీంతో నలుగురికి గాయాలు కాగా వీరిని 108 వాహనంలో ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం దుగ్గాని భాస్కర్ మృతి చెందాడు. ఇతనికి భార్య, కుమారుడు ఉన్నారు. భాస్కర్ మృతదేహానికి ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వమించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు

కడప లీగల్, అక్టోబరు 27, ప్రభాతవార్త:

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కోసం స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, స్నేహపూర్వక స్వభావం, సోదర భావం, దేశభక్తి తదితర అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించినట్లు అడిషనల్ సివిల్ జడ్జీ, ఫుల్ అడిషనల్ ఛార్జ్ సెక్రటరీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు నగరంలోని కాగితాలపెంటలో ఉన్న జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల, చెమ్ముమియాపేటలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 గుడ్ టచ్, బ్యాడ్ టచ్, స్నేహపూర్వక స్వభావం మరియు సోదర భావం దేశభక్తి తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో టీం సభ్యులైన సురేష్ సహాయం, నిర్మలాదేవి,ఇన్‌ఛార్జి హెడ్మాస్టర్,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శరవేగంగా పునరావాస గ్రామాలలో మౌలిక వసతులు కల్పించాలి

– కలెక్టర్ గిరీష

ఓబులవారిపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలం మంగంపేట పునరావాస గ్రామాల్లో శరవేగంగా మౌలిక వసతులు కల్పించాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష సూచించారు. వీలైనంత త్వరలో పనులు పూర్తి చేస్తే పునరావాస గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు లేకుండా సురక్షితంగా ఇంటి నిర్మాణా పనులు చేపడతారని ఆయన సీసీ రోడ్లను ఇంటి స్థలాలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ చిన్న చిన్న గ్రామస్థులు సమస్యలు ఉన్నాయని వాటిని క్షుణ్ణంగా పరిశీలించి అందరికి సమ న్యాయం చేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. వీలైనంత త్వరలో పునరావాస గ్రామాలకు అందాల్సిన పరిహారం అందిస్తామని సూచించారు.కార్యక్రమంలో ఏపీఎండీసీ అధికారులు, వైసీపీ నాయకులు, పంచాయతీ అధికారులు, ఇరిగేషన్, హౌసింగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కడిగిన ముత్యంలా విడుదల అవుతారు

జమ్మలమడుగు, అక్టోబరు 27, ప్రభాతవార్త:



తెదేపా జాతీయ అధ్యక్షులు మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడపై బనాయించిన కేసుల నుంచి కడిగిన ముత్యంలా ఆయన బయట పడతారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి తెలిపారు. జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని పెద్దపసపల మోటులో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తేరు రోడ్డు పసుపుల ఆసుపత్రి సందులో బాబుతో నేను భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి టీడీపీ మినీ మేనిఫెస్టోను వివరించి తెదేపాను గెలిపించాలన్నారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శివనాథరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, బాల పుల్లారెడ్డి, మహేంద్ర, మోహన్ రెడ్డి, రమణారెడ్డి, బాల పుల్లారెడ్డి, శంకర్‌రెడ్డి, ఎంఎం బాషా, పెద్ద పుల్లారెడ్డి, చిన్నపుల్లారెడ్డి, గైబు, మునేష్, జగదీష్, ఆదినారాయణరెడ్డి, గోపాల్‌రెడ్డి, నాని, జగన్నాయకులు, మహబూబ్ బాషా, గోపాల్, శంకర్ రెడ్డి, వెంకటరమణ, గిరి, మునిస్వామి, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భిక్షాటన చేసి ప్రజల దాహార్తిని తీరుస్తాం

పీలేరు, అక్టోబరు 27 ప్రభాతవార్తః



పంచాయతీలో తాగునీటి సమస్యను తీర్చేందుకు సర్పంచి తన మద్దతు దారులతో కలిసి భిక్షాటన చేసిన సంఘటన వాల్మీకిపురం మండలంలోని చింతపర్తి మేజర్ పంచాయతీలో చోటుచేసుకుంది. వివరాలు చింతపర్తిలో మదనపల్లె- తిరుపతిరోడ్డులోని తాగునీటి బోరుబావితో సగం పంచాయతీకి తాగునీటి పైపులైన్ ద్వారా వెళ్తాయి. అయితే ఈబోరు మోటరు మరమ్మతుకు గురికావడంతో చింతపర్తిలోని జడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు తోటవీధి, బజారువీధి దళితవాడలకు వారం రోజుల నుంచి తాగునీరు బంద్ అయింది. దీంతో సర్పంచి మహిత , సెక్రటరీ నాగేంద్రబాబు దష్టికి తీసుకెళ్లారు. పంచాయతీలో నిధులు ఉన్న సెక్రటరీ స్పందించలేదు. మరోపక్క జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు పంచాయతీ ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో చేసేదేమీ లేక తమ మద్దతు దారులైన తెదేపా నాయకులతో కలిసి చింతపర్తిలో శుక్రవారం వీదివీది తిరిగి బిక్షాటన చేశారు. వచ్చిన నిధులతో తాగునీటి మోటరు బిగించి తాగునీటి సమస్యను తీరుస్తామని సర్పంచి తెలిపారు. ఈసందర్భంగా సర్పంచి మాట్లాడుతూ గతంలో సైతం మోటార్లు మరమ్మతులకు తమ సొంత నిధులు వెచ్చించిన రాజకీయ కారణాలతో సెక్రటరీ తమకు సహకరించలేదన్నారు. అందుకే చేసేదేమి లేక తాము భిక్షాటన చేసి ప్రజల దాహార్తిని తీరుస్తున్నామని సర్పంచి ఆవేదన వెళ్లబుచ్చారు.

## అంగరంగ వైభవంగా పట్టాభి రామాలయంలో పవిత్రోత్సవాలు

వాల్మీకిపురం, అక్టోబరు 27 ప్రభాతవార్తః



తితిదే ఆధ్వర్యంలోని స్థానిక పట్టాభిరామాలయంలో పవిత్రోత్స వాలు గత మూడు రోజుల నుంచి అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో మూడోరోజు శుక్రవారం ఉదయత్పూర్వం సుప్రభాతసేవతో కార్యక్రమాలు ప్రారంభమైయ్యాయి. యధావిధిగా నిత్యసేవలు జరిగాయి. తదుపరి ఆలయ ప్రాంగణంలోని ఆస్థాన మండపంలో ఉదయం 7గంటల నుంచిమధ్యాహ్నం ఒంటిగంట వరకు శాస్త్రజ్ఞ వేదపండితుల మంత్రోచ్ఛారణ మద్య పవిత్ర సమర్పణ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని ఊంజల్ మండపంలో స్వామివార్లను అధిరోహింప చేసి స్నపన తిరుమంజన సేవను నేత్రపర్వంగా అర్చకులు జరిపించారు. నేడు శనివారం మహాపూర్ణాహుతి, పవిత్ర విసర్జన, పవిత్ర వితరణ కార్యక్రమాల అనంతం సీతారాముల తిరుచిని అధిరోహించి వాల్మీకి క్షేత్రంలోని నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈకార్యక్రమంలో తితిదే అధికారులు కష్ణమూర్తి, వేద పండితులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, కష్ణ భట్టార్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌బీకేలో రైతులకు గ్రామ సభ

పెండ్లిమర్రి, అక్టోబరు 27, ప్రభాతవార్త:



మండలంలోని ఈ ఏడాదికి సంబంధించిన పంట సాగుకు ఈ క్రాప్‌పై శుక్రవారం పెండ్లిమర్రి రైతు బరోసా కేంద్రంలో రైతులతో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి బ్లెస్సీ మాట్లాడుతూ ఈ క్రాప్‌పై రైతులకు గ్రామ సభ నిర్వహించడం జరిగిందన్నారు ఈ క్రాప్ బుకింగ్ చేసుకున్న రైతుల వివరాలను రైతులకు చదివి వినిపించారు ఈ క్రాప్‌లో పేరు నమోదు చేయించుకోని వారు మరలీ చేయించుకొనే అవకాశం ఉందన్నారు. ఈ క్రాప్‌లో పంట నమోదు తదితర వాటిలో అభ్యంతరాలుంటే రాతపూర్వకంగా తెలపాలని సూచించారు. పాతసంగటిపల్లె, రంపతాడు, గొందిపల్లె, తదితర గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ఏ వసంత, వినోద్, అశోక్, చిట్టి, ఆర్‌బీకే సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌ప్లాన్ నిధులు మళ్లించిన జగన్‌సర్కార్ బస్సు యాత్రలు సిగ్గుచేటు

టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్‌రాజు ధ్వజం

రాజంపేట అర్బన్, అక్టోబరు 27 ప్రభాతవార్త



నా ఎస్‌సి, ఎస్‌టి, బిసిలంటూ పాట పాడే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆ సామాజిక వర్గాలకు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన 1.24 లక్షల కోట్ల నిధులన్నీ వేరే పనులకు మళ్లించి వారి కోసం సాధికారిక బస్సుయాత్ర అంటూ జనంలోకి రావడం సిగ్గుచేటు అని తెలుగుదేశంపార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు ధ్వజమెత్తారు. శుక్రవారం రాజంపేటలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి సామాజిక వర్గాలకు తీరని ద్రోహం చేసిన జగన్‌సర్కార్ వారికి క్షమాపణ చెప్పిన తర్వాతే బస్సు యాత్ర కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికలు సమీపిస్తున్నవేళ జగన్‌కు అనగారిన వర్గాల ప్రజలు గుర్తుకు వస్తున్నారా అని ప్రశ్నించారు. పరదాలు కట్టి పర్యటనలకు వస్తున్న సిఎం తన మంత్రులచే సాధికారిక సామాజిక యాత్ర చేయాలని ఆదేశించడం చూస్తే కలిబొల్లి కబుర్లు చెప్పి మరోసారి ఆ వర్గాలను మోసం చేసేందుకేనని అన్నారు. ఎస్‌సి సబ్‌ప్లాన్ నిధులతో ఎక్కడైనా పనులు చేశారా అని ప్రశ్నించారు. ఆ నిధులు దేనికి మళ్లించారో దమ్ముంటే చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్‌సిలపై సిఎంకు ఉన్న ప్రేమ ఇదేనా అని నిలదీశారు. ఎస్‌సి కార్పొరేషన్, ఎస్‌టి కార్పొరేషన్ బిసి కార్పొరేషన్‌లను నిర్వీర్యం చేసి ఆ సామాజిక వర్గాల ఆర్థిక అభ్యున్నతికి గండికొట్టారని విమర్శించారు. కార్పొరేషన్‌ల పదవులు మాత్రం కేటాయించి పార్టీ నాయకులకు నెలనెలా ఉపాధి కల్పించారే తప్ప పేద, బడుగు బలహీనవర్గాలకు చెందిన ఆ సామాజిక వర్గాల పేదలకు ఒరిగిందేమి లేదని స్పష్టం చేశారు. నాలుగన్నరేళ్ల పాటు సబ్‌ప్లాన్ నిధులను మళ్లించడం సిఎంకు తెలియదా అన్నారు. దమ్ముంటే ఎస్‌సి ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై శ్వేతపత్రం ప్రకటించాలని సవాల్ విసిరారు. రానున్న ఎన్నికల్లో జగన్ చేసిన మోసాన్ని గుర్తు పెట్టుకుని ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో పార్టీ రాజంపేట మండల గ్రామీణ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్యానాయుడు, మాజీ మండల కమిటి అధ్యక్షులు సుబ్రమణ్యంనాయుడు, సిద్దవటం మాజీ జడ్‌పిటిసి చలమయ్యయాదవ్, తెలుగుయువత నేత సతీష్‌రాజు, శవనవారిపల్లె సర్పంచ్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలం జీవించడానికి ఆహారం అలవాట్లలో మార్పు రావాలి

– రీసోర్స్ పర్సన్ ఈశ్వరి

రాయచోటి, అక్టోబరు 27, ప్రభాతవార్త:



ప్రస్తుత సమాజంలోని ప్రజలు ఆహారపు అలవాట్లను మార్చుకుంటే దీర్ఘకాలం జీవిస్తారని రీసోర్సు పర్సన్ ఈశ్వరి అన్నారు. రాయచోటి శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఆహారం - ఆరోగ్యం అనే అంశంపై విద్యార్థినీ విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు ఆరోగ్యంపై మనం తీసుకునే జాగ్రత్తలే రాబోయే రోజుల్లో సంతోషంగా జీవించేందుకు అవకాశం ఉంటుందన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం కూడా చేయడం చాలా ముఖ్యమన్నారు. శ్రీసాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం.సుదాకర్‌రెడ్డి మాట్లాడుతూ ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలని, ఆకుకూరలు, చిరు ధాన్యాల వినియోగం వలన శరీర ఇమ్యూనిటీని పెంచుకొని రక్తపోటు, మధుమేహం, రక్తహీనత, క్యాన్సర్, గుండె జబ్బులు వంటి వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బాలాజీ,విభాగాధిపతులు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## వై.కోటలో నాకా బందీ

– చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

– సీఐ మధుసూదన్‌రెడ్డి

ఓబులవారిపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్త:

గ్రామాల్లో చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపుతూ అటువంటి కార్యక్రమాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించడం జరుగుతుందని రైల్వేకోడూరు సీఐ మధుసూదన్‌రెడ్డి సూచించారు. శుక్రవారం ఉదయం వై.కోట గ్రామంలో నాకా బంధీ నిర్వహించి నాటు సారా, ఎర్రచందనం, గంజాయి, తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ప్రజలకు సూచించారు. ఏమైనా చట్టవ్యతిరేక కార్యకాలాపాలకు పాల్పడే వారి సమాచారం ఉంటే తెలపాలని సూచించారు.కార్యక్రమంలో ఎస్‌ఈబీ ఎస్ఐ నరసింహులు, ఓబులవారిపల్లె ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, ఓబులవారిపల్లె పోలీసులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలు సారా నిర్మూలనపై ప్రత్యేక దష్టి

డీఎస్పీ మహబూబ్‌బాషా

సుండుపల్లె, అక్టోబరు 27 ప్రభాతవార్తః



గ్రామాల్లో శాంతి భద్రతలపై ప్రత్యేక దష్టి సారిస్తున్నట్లు సారా నిర్మూలనే లక్ష్యంగా పోలీసులు పనిచేయాలని డీఎస్పీ మహబూబ్‌బాషా తెలిపారు. శుక్రవారం ఉదయం మండలంలోని మాచిరెడ్డిగారిపల్లె గ్రామ పంచాయతీ వాయాలదడ్డులో కార్డన్ సర్చ్ నిర్వహించారు. రాయచోటి రూరల్ సీఐ తులసీరామ్, సుండుపల్లె, సంబేపల్లె, వీరబల్లి ఎస్సైలు రామకష్ణారెడ్డి, షరీఫ్, చంద్రమోహన్‌లు డీఎస్పీతో కలిసి చిల్లర అంగళ్లు, ఊరి బయట సారా నిలువ చేసే ప్రదేశాలలో తనిఖీలు నిర్వహించారు. కొత్త వ్యక్తులు ఎవరైనా పల్లెల్లోకి వస్తే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సారా తయారుచేసిన, అమ్మినా కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. గతంలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారిపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా బస్సు యాత్ర హాస్యాస్పదం

వేంపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్త :



వైకాపా సామాజిక సాధికార బస్సుయాత్ర చేపట్టడం హాస్యాస్పదంగా ఉందని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం ఆయన వేంపల్లెలో మాట్లాడుతూ వంద ఎలుకలను తిన్న పిల్లి కాశీయాత్ర చేసినట్లుగా వైకాపా వైఖరి ఉందని ఆయన తప్పుపట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టి వర్గాల్లోని పేదలకు వైకాపా ప్రభుత్వం అనేక విధాలుగా అన్యాయం చేసిందని ఆరోపించారు. అమరావతి ప్రాంతానికి చెందిన ఎస్సీ రైతులకు బేడీలు వేసి ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసులు పెట్టిందన్నారు. ఆయా కార్పొరేషన్లకు నిధులు లేక ఉత్సవ విగ్రహాలుగా తయారయ్యాయన్నారు. విద్యుత్, బస్సు, నిత్యావసర సరుకుల ధరలు పెంచడం ద్వారా జగన్ పాలనలో బలహీన వర్గాల వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టిలకు కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు కల్పించిందన్నారు. 68ఏళ్ల కిందటే దళిత వర్గానికి చెందిన సంజీవయ్యను ముఖ్యమంత్రిగా, ఏఐసీసీ అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ చేసిందన్నారు. సామాజిక సాధికారత పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే ముఖ్యంత్రి పదవి లేదా వైకాపా అధ్యక్ష పదవిని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టిలకు ప్రకటించాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## ప్రజా సంక్షేమం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం

పులివెందుల రూరల్, అక్టోబరు 27, ప్రభాతవార్త :



ప్రజా సంక్షేమం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని 20, 22, 28వార్డులలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. కౌన్సిలర్లు లక్ష్మిభార్గవి, గుల్జార్‌బేగం, శ్యామలల ఆధ్వర్యంలో పువ్వులు చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వైఎస్ మనోహర్‌రెడ్డి వివరించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాదరణ పొందుతోందని తెలిపారు. అనంతరం ప్రజల నుండి వచ్చిన సమస్యలను అధికారుల ద్వారా పరిష్కరించారు.కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్, సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ హాఫీజ్, ఓతూరు సూల్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్గో నందు డోర్ డెలివరీ మాసోత్సవం



పీలేరు, అక్టోబరు 27 ప్రభాతవార్తః

స్థానిక ఆర్టీసీ సిబ్బంది డిపో మేనేజరు బండ్లకుమార్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎం మాట్లా డుతూ కార్గో డోర్ డెలివరీ మా సోత్సవం సందర్భంగా రాష్ట్రం లోని 90 పట్టణాలలో 50 కేజీల వరకు పది కిలోమీటర్లు విస్తీరణం వరకు డోర్ డెలివరీ సదుపాయం కలదని తెలియజేస్తూ మనమందరం ఈవిషయాన్ని ప్రయాణికుల వద్దకు చేరవేయాలని తెలియజేస్తూ ప్రయాణికులనైనా, పార్శిల్స్‌ను అయినా క్షేమంగా వేగంగా గమ్యస్థానాలకు చేర్చడం ఆర్టీసీకే సాధ్యమని తెలియజేశారు. ఈకార్గో మాసోత్సవాల్లో భాగంగా మనం డోర్ డెలివరీ గురించి విస్తతంగా వ్యాపారస్తులకు, బ్యాంకుఅధికారులకు మన డోర్‌డెలివరి గురించి తెలియజేయవ లెనని కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మేనేజరు సుబ్బమ్మ, గ్యారేజీ ఇంచార్జి హరినాద్‌రెడ్డి, సెక్యూరిటీ హెడ్‌కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.